నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం 7 ఫిబ్రవరి 2023

కంటి వెలుగు శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని నందారం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలు నాయక్, జెడ్పీటీసీ భూక్యా మంగ శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు వైద్య శిబిరాన్ని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అవయవాలలోకెల్లా ప్రధానమైనవి కళ్ళు కాబట్టి వాటిని సక్రమంగా చూసుకోవాల్సిన బాధ్యత మనదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగాల ఎల్లయ్య, ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ కొట్టే శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ భీలు నాయక్, వైద్యాధికారి గౌతమి, ఏఎన్ఎం జ్యోతిరాణి, మంజుల లతో పాటు ఆశా వర్కర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి



నవ తెలంగాణ -గజ్వేల్

'అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి. ప్రస్తుతం ప్రకటించిన జాబితాలో అనర్హులను తొలగించాలి. స్థలమున్న వారికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం ఇవ్వాలి. పట్టణంలో సమగ్రంగా సర్వే చేయాలి' అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో సుమారు ఇల్లు లేని కుటుంబాలు 7 వేలకుపైగా ఉంటే సమగ్రంగా సర్వే నిర్వహించకుండా కేవలం 118 మందిని మాత్రమే ఎంపిక చేయడం సరైనది కాదని అన్నారు. అనేక మంది పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, బీడీ కార్మికులు, ప్రైవేటు పరిశ్రమలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు, 12 నుంచి 24 గంటలు పని చేసిన కుటుంబాలకు గడవని పరిస్థితి ఉందన్నారు. వారికి వచ్చే ఆదాయంలో నుంచి 40 శాతానికిపైగా అద్దెలు చెల్లించాల్సి వస్తోందన్నారు.

అంకెల బడ్జెట్

- అభివృద్ధి, సంక్షేమ పథకాలకే కేటాయింపులు
- సాగునీటి ప్రాజెక్టులకు అరకొరే..
- బీసీ, ఎంబీసీలకు కొసరు నిధులే
- ఉమ్మడి మెదక్ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులేవి?
- రాష్ట్ర బడ్జెట్‌పై విపక్షాల అసంతృప్తి



నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీర్ హరీశ్‌రావు సోమవారం శాసన సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై విపక్షాలు పెదవి విరుస్తున్నాయి. 2023 -24 సంవత్సరానికి సంబంధించి 2 లక్షలా 90 వేలా 396 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో అంకెల పద్దుల కూర్పు తప్ప ఆచరణలో ఖర్చు పెడుతున్నది లేదని సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, బీజేపి లాంటి విపక్ష పార్టీలు పేర్కొంటున్నాయి. అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి మంత్రి హరీశ్ రావు బడ్జెట్ కేటాయింపుల పద్దులను చదివి వినిపించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని చెప్పారు. సాగు, తాగు నీటి ప్రాజెక్టులు కడుతున్నామని సెలవిచ్చారు. గత ఏడాది కంటే ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపులు పెంచామని తెలిపారు. ఆసరా పెన్షన్లు, దళిత బంధు, రైతుబంధు గొర్రెల, చేపల పంపిణీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికరణ, మెడికల్ కళాశాలల ఏర్పాటు వంటి పథకాలపై ప్రత్యేక దృష్టి సారించినప్పటికీ వాటికి కేటాయించిన నిధులను ఆ ఆర్థిక సంవత్సరములోనే ఖర్చు పెడుతున్న పరిస్థితి లేదని విపక్షాలు విమర్శిస్తున్నాయి. భారీ సాగు నీటి ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తయినప్పటికీ పెండింగ్ లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ఇతర ప్రాజెక్టులకు ఈ బడ్జెట్లో అవసరం మేరకు నిధులు కేటాయించలేదని రైతు సంఘాలు సూచిస్తున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి హైదరాబాద్ - సంగారెడ్డి మెట్రో రైల్, హైదరాబాద్- జహీరాబాద్ ఎంఎంటిఎస్ రైలు మంజూరు, సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్ట్ స్కీం, టేక్మాల్ గుండువాగుకు మంజీరా నీటి తరలింపు పనులకు నిధులివ్వడం, మెదక్ లో పీజీ కళాశాల, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు, సంగారెడ్డి, మెదక్, గజ్వేల్, హుస్నాబాద్ దుబ్బాక నర్సాపూర్, జైరాబాద్, నారాయణఖేడ్, హుస్నాబాద్, దుబ్బాక వంటి పట్టణాల అభివృద్ధికి అదనపు నిధుల కేటాయింపు జరగలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు నిధులు ఇవ్వడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం చేసింది. గురుకుల, సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచకపోవడం వల్ల చాలీచాలని ఆహారపదార్థాలతో సరిపెట్టుకుంటున్నారు. నాలుగేళ్ల క్రితం కొద్దిపాటిగా ఛార్జీలు పెంచిన ప్రభుత్వం ఈ బడ్జెట్ లో అదనంగా నిధులు కేటాయించలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు బడ్జెట్ లేకపోవడం వల్ల విద్యార్థులకు ఉపకార వేతనాలు అందట్లేదు. ఈ బడ్జెట్లో వీటికి అదనంగా కేటాయింపులు జరగలేదు. దళిత బంధుకు రూ.17700 కోట్లు కేటాయించినప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో ఖర్చుపెట్టే పరిస్థితి ఉండదు. 2022 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నియోజకవర్గంలో 1500 యూనిట్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ఒక్కటి కూడా గ్రౌండింగ్ చేయలేదు. 2023 24 ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించినా అవి పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేస్తారనే నమ్మకం లేదని %ఎజజూం%, ఇతర దళిత సంఘాలు పేర్కొంటున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధులాగా గిరిజన బంధు కూడా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ బడ్జెట్లో దళిత బంధుకు మాత్రం నిధులుచిన ప్రభుత్వం గిరిజన బంధుకు ఎలాంటి నిధులు కేటాయించలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గిరిజన జనాభా అత్యధికంగా ఉంది. బీసీ కులాలకు కూడా బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు రెండేళ్లుగా నిధులు లేక మంజూరి ఆగిపోయింది. ఎంబీసీలకు సంబంధించి 100 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారు. వడ్డెర, నాయి బ్రాహ్మణ, రజక, గీత, పూసల, శాలివాహన, మేదర, విశ్వకర్మ, ఉప్పర, బోయ, పూసల వంటి కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు 10 వేల కోట్లు కేటాయించి ఖర్చు చేయాలని డిమాండ్ ఉన్నప్పటికీ ఈ బడ్జెట్ లో మాత్రం 300 కోట్లు మాత్రమే కేటాయించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం దాదాపు ఆగిపోయింది. గతంలో మంజూరైన ఇళ్లను కూడా నిర్మించేందుకు నిధులు లేక కాంట్రాక్టర్లు అనేక ప్రాంతాల్లో ఇ ళ్ల నిర్మాణం ఆపేశారు. ఈ బడ్జెట్లో అంతగా కేటాయింపులు చూపలేదు. పైగా ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం అందుకు సంబంధించిన ప్రత్యేక బడ్జెట్ ఇవ్వలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి కంది, కొండాపూర్, జహీరాబాద్, నారాయణఖేడ్, గజ్వేల్, నరసాపూర్, మెదక్, రామాయణపేట, హుస్నాబాద్, సిద్దిపేట, కొమురవెల్లి వంటి ప్రాంతాల్లో వేలాది మంది పేదలు ఇళ్ల స్థలాల కోసం ఆందోళన చేస్తున్నారు. ఈనెల 9న రాష్ట్రవ్యాప్తంగా పేదలందరూ హైదరాబాదులో కదం తొక్కనున్నారు ఈ బడ్జెట్ సమావేశాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం, ఇల్లు కట్టించడం కోసం ప్రత్యేకమైన ప్రకటన కానీ, నిధులు కానీ ప్రకటించలేదు. కార్మికులకు కేటాయింపులు ఏమీ లేవు. లక్షలాది మంది రవాణా రంగ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా జాతాలు చేసి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు ప్రస్తావన గురించి ఈ సమావేశాల్లో ఎలాంటి చర్చ లేదు. కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని జీవోలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయట్లేదు. ఈ బడ్జెట్ లో నైనా కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాల గురించి నిధులు కేటాయిస్తారని ఆశపడ్డ కార్మికులకు నిరాశ మిగిలింది. సంగారెడ్డి మెదక్ సిద్దిపేట జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి జరుగుతోంది. పరిశ్రమలు విస్తరిస్తున్నాయి. వలస కార్మికులకు ప్రభుత్వం ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో కార్మిక వర్గం ఈ బడ్జెట్ పై తీవ్ర అసంతృ వ్యక్తం చేస్తున్నారు. మహిళా సాధికారత గురించి ప్రస్తావించిన మంత్రి గారు మున్సిపాలిటీల్లో సమభావన సంఘాలకు ఇవ్వాల్సిన పావలా వడ్డీ బకాయిలు కోట్లల్లో పేరుకుపోయాయి. గ్రామాల్లో స్వయం సహాయక సంఘాలకు కూడా వడ్డీ రాయితీ అందట్లేదు. రాష్ట్ర బడ్జెట్లో వివిధ శాఖలకు కేటాయింపులు అంకెలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ గత ఆర్థిక సంవత్సరంలో కేటాయింపులను పరిశీలిస్తే 50% కూడా ఖర్చు చేసిన పరిస్థితి లేదు. ఈ అధిక సంవత్సరంలో కూడా కేటాయింపులకే పరిమితమైతే బడ్జెట్లో నిర్దేశించిన లక్ష్యం నెరవేరడం కష్టమేనని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు.

సంగారెడ్డికి మెట్రో లైన్ విస్తరణకు నిధులే



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిర్లక్ష్యం చేసిందని విమర్శించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఈరోజు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లోనూ ప్రజలను విస్మరించింది. మియాపూర్ సంగారెడ్డి వరకు మెట్రో లైన్ విస్తరించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఇదే విషయాన్ని మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లాం ఈ బడ్జెట్లో మెట్రో లైన్ విస్తరణకు ఎలాంటి కేటాయింపులు చేయలేదు ఇది సంగారెడ్డి ప్రజలకు తీరని అన్యాయం హైదరాబాద్ జహీరాబాద్ ఎంఎంటీఎస్ రైలు కూడా మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ గురించి బడ్జెట్లో ఎలాంటి ప్రస్తావన చేయలేదు కరువు కాటకలతో నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలు బతుకుజరువు కోసం వలస వెళుతున్నారు వలసలు నివారించేందుకు అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వం సంగమేశ్వర బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎందుకు సరిపడా నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు తోపాటు జహీరాబాద్ సంగారెడ్డి వరకు సాగునీటి వనరులు అందుతాయి అన్నారు సాగునీటి ప్రాజెక్టులు త్రిబుల్ ఆర్ ఇతర పరిశ్రమల కోసం రైతుల పంట పొలాలను సేకరిస్తున్న ప్రభుత్వం వారికి మార్కెట్ ధర కనుగొనగా నష్టపోయారని చెల్లించేందుకు కావాల్సింది బడ్జెట్లో కేటాయించలేదు నిర్వాసితులు భూములు కోల్పోయి వీధిపాలవుతుంటే ప్రభుత్వం మాత్రం పట్టినట్టు ఉండడం సరైనది కాదు రైతుల్ని సాగు బొమ్మలతో దూరం చేస్తూనే తమ రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం దూరంగా ఉందన్నారు.సంగారెడ్డి లోని ఎనిమిది మున్సిపాలిటీలు 649 గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన నిధులను ఈ బడ్జెట్లో కేటాయించాలని డిమాండ్ చేశారు.

– గొల్లపల్లి జయరాజ్, సీపీఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి

వెనకబడిన మెదక్ జిల్లాకు తీరని అన్యాయం



వెనకబడిన మెదక్ జిల్లాకు బడ్జెట్లో అదనపు నిధులు కేటాయించాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో మాత్రం చేరిన అన్యాయం చేసింది. మెదక్ పట్టణ అభివృద్ధిలో భాగంగా రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది ఇప్పటికే ప్రభుత్వ పెద్దలు రింగ్ రోడ్డు గురించి హామీ ఇచ్చారు ఈ బడ్జెట్లో ఆ పనులకు సంబంధించిన ప్రస్థాన ప్రస్తావన లేదు. మెదక్ జిల్లా కేంద్రంలో పీజీ కళాశాల తో పాటు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు వీటి గురించి కూడా బడ్జెట్లో ప్రస్తావించలేదు టేక్మాల్ మండలంలోని గుండు వాగుకు మంజీర జలాలను తరలించేందుకు కావలసిన పనులకు నిధులు కేటాయించాలి మంజీర నీళ్ల తరలించడం ద్వారా మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందనుంది.

– ఎ.మల్లేశం, సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి

మొక్కుబడి నిధులు



రాష్ట్ర బడ్జెట్లో ఎప్పటి మాదిరే మొక్కుబడి నిధుల్ని ప్రకటించారు గత ఏడాది ప్రకటించిన నిధుల్ని పరిశీలించుకోలేదు ఈ బడ్జెట్ లో కూడా అంకుల్ గారడి చేశారు సిద్దిపేట జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి పనులు పట్టణ గ్రామాల అభివృద్ధి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమం నిరుద్యోగ సమస్య విద్య వైద్య రంగాలలో నిధుల పెంపు కు పెద్దగా ప్రాధాన్యత దక్కలేదు.

– ఎ.మల్లారెడ్డి, సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి

దళిత సంక్షేమం ఉత్త మాట



రాష్ట్ర బడ్జెట్లో దళిత సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్టు అంకెలు మాటలు తప్ప ఆచరణలో జరగట్లేదు గత ఏడాది దళిత బంధు ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం కేటాయించిన నిధుల్ని 40 శాతం కూడా ఖర్చు చేయలేదు కోసం 17700 కోట్లు చూపారు వాటిని ఖర్చు పెడతారు అనేది స్పష్టత లేదు 2022 23లో నియోజకవర్గానికి 1500 దళిత బంధువుల గ్రామం చేయాల్సి ఉండగా ఒకటి కూడా పూర్తి చేయలేదు. ఈ అధిక సంవత్సరంలోనైనా నిర్దేశించిన యూనిట్లను గ్రౌండింగ్ చేయాలి నియోజకవర్గానికి కొంతమంది కాకుండా సంగారెడ్డి మెదక్ సిద్దిపేట జిల్లాలో ఉన్న దళిత కుటుంబాలన్నీటికి దళిత బంధు కింద ఆర్థిక సహాయం అందించాలి.

– అతిమేల మాణిక్యం, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

కార్మిక వర్గాన్ని విస్మరించిన బడ్జెట్



రాష్ట్ర బడ్జెట్లో కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారు పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందిన సంగారెడ్డి మెదక్ సిద్దిపేట ప్రాంతాలకు వేలాదిగా వలస కార్మికులు వస్తున్నారు. పరిశ్రమలు విస్తరిస్తున్నాయి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయట్లేదు ఈ బడ్జెట్ లో నైనా కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాలు ఇవ్వడం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటారని కార్మికులు ఎదురుచూశారు రవాణా రంగా కార్మికులు సంక్షేమ బోర్డు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించారు వారి డిమాండ్ ను కూడా ప్రభుత్వం పట్టించుకోలేదు మధ్యాహ్నం భోజనం కార్మికులకు కొద్దిపాటి వేతనం పెంచిన అంగన్వాడీలు ఆశలకు కూడా 26 వేల జీతం ఇవ్వాలి. అసెంబ్లీ తరంగా కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన పట్టించుకోలేదు భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధుల్ని వాడుకుంటున్న ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం మాత్రం అదనంగా నిధులు ఏమి ఇవ్వట్లేదు పారిశ్రామిక వ్యక్తులకు రాయితీలు ఇవ్వడం అవి కాకుండా ఉత్పత్తులు చేస్తూ సంపద పెంచుతున్న కార్మికుల సంక్షేమం కోసం కూడా ప్రభుత్వం నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది.

– సాయిలు, సీఐటీయూ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి

బీసీలకు మొక్కుబడి నిధులు



52% పైగా ఉన్న బీసీలకు రాష్ట్ర బడ్జెట్లో మాత్రం మొక్కుబడి నిధులే కేటాయించారు బీసీ సంక్షేమానికి 629 కోట్లు పదులు చూపినప్పటికీ అవి ఆచనంలో ఖర్చు చేయట్లేదు గత రెండేళ్లుగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఇవ్వాల్సిన సబ్సిడీ రుణాలు ఆగిపోయాయి బీసీ విద్యార్థులకు ఉపకార వేతనాలు బకాయిలు పేరుకుపోయాయి గత రెండేళ్లలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ లకు నిధులు లేవు ఈసారి కూడా నిధులను పెంచలేదు ఎంబిసిలకు పదివేల కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ప్రభుత్వం మాత్రం 100 కోట్లు మాత్రం విదిల్చింది సంబంధించిన కార్పొరేషన్లు ఫెడరేషన్లకు చైర్మన్లను ప్రకటించి ఉత్సవ విగ్రహాలు చేయడం వల్ల ఆ వర్గాలకు ప్రయోజనమేమీ ఉండదు పదివేల కోట్ల రూపాయలను బడ్జెట్లో కేటాయించి ఖర్చు చేయడం ద్వారానే బీసీ ఎమ్మెల్సీల సంక్షేమం సాధ్యపడుతుంది.

– రమేష్ గౌడ్ వృత్తిదారుల సంఘం కన్వీనర్

దాచారం గ్రామ పంచాయతీకి రూ.10 వేల జరిమానా

వినియోగదారునికి చెల్లించాలని ఫోరం ఆదేశాలు

నవతెలంగాణ-బెజ్జంకి

మంచి నీరు రావడం లేదని పలుమార్లు గ్రామ పంచాయతీ కార్యదర్శికి, పాలకవర్గం సభ్యులకు విన్నవించినా నీరివ్వలేదని గ్రామస్తుడు వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించారు. దీంతో గ్రామ పంచాయతీకి రూ.10 వేల జరిమానా విధిస్తూ కరీంనగర్ జిల్లా వినియోగదారుల ఫోరం ఆదేశాలు జారీ చేసినట్టు బాధితుడు బోడిగే రామచంద్రం సోమవారం తెలిపారు. 2014లో దాచారం గ్రామ పంచాయతీ నిబంధనల ప్రకారం స్థానికుడు బోడిగే రామచంద్రం మంచినీటి కనెక్షన్ తీసుకున్నాడు. తీసుకున్న నాటి నుండి సుమారు ఏడాది పాటు మంచినీరు రాకపోవడంతో మరోమారు గ్రామ పంచాయతీకి విన్నవించాడు. మంచిగా సరఫరాయ్యే పైపు లైన్ నుండి కాకుండ్ సరఫరా లేని పైపులైన్ నుండి మంచి నీరు నల్లా కనెక్షన్ ఇచ్చి గ్రామ పంచాయతీ మనోవేదనకు గురి చేసిందని 2015,నవంబర్ 3న కరీంనగర్ జిల్లా వినియోగదారుల ఫోరాన్ని బాధితుడు ఆశ్రయించాడు. 2023 జనవరి 11న బాధితుడిని మనోవేదనకు గురి చేసినందుకు రూ.5 వేలు, మంచి నీరు సరఫరా చేయనందుకు రూ.5 వేలు (రూ.10వేలు) గ్రామ పంచాయతీకి జరిమానా విధిస్తూ తక్షణమే మంచినీరు సరఫరాయ్యే కనెక్షన్ ఇవ్వాలని వినియోగదారుల పోరం ఆదేశాలు జారీ చేసింది.

కళాకారుడు పిన్నింటి దాసుకు నంది అవార్డు



నవ తెలంగాణ-కొమురవెల్లి

మండలంలోని ఐనాపూర్ గ్రామానికి పిన్నింటి దాసు అశేష ప్రతిభ కనబరిచి నంది అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర కళాకారుల ఐక్యవేదిక హనుమకొండ లోని ఆర్ట్స్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కవులు కళాకారులు సాహిత్యం వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేశారు. 2023 నంది అవార్డు ను ప్రముఖ గాయకులు గద్దర్, విమలక్క, ఏపూరి సోమన్న, నేర్నాల కిషోర్, చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నట్టు దాసు తెలిపారు. అవార్డు రావడం పట్ల జిల్లాలోని లోని ప్రజా ప్రతినిధులు నాయకులు తోటి కళాకారులు దాసును అభినందించారు.

అవార్డులు సత్కారాలతో పూట గడుస్తలేదు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అనేకమంది కళాకారులు కష్టపడ్డారని ప్రభుత్వం కొంతమంది కే కళాసారదులుగా అవకాశం కల్పించడంతో మరెందరో అర్హత ఉన్న కళాకారులు ప్రస్తుతం పూట గడవని స్థితిలో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఇంకా తమకు కళాసారదులుగా అవకాశం కల్పిస్తుందని తమ బతుకులు బాగుపడతాయని. గంపెడశతో ఎదురుచూస్తున్నరని, ప్రభుత్వం వారిని గుర్తించి ఆదుకోవాలాని, దళిత కళాకారులకు కనీసం దళిత బందులోనైనా అవకాశం కల్పించాలనీ, టిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు అధికారం చేపట్టినా ఉద్యమ కళాకారులకు తగిన న్యాయం జరగలేదని పిన్నింటి దాసు నవ తెలంగాణకు ఆవేదనతో కూడిన తన మనోగతాన్ని వివరించారు.

పార్ట్ టైం స్వీపర్లను పర్మినెంట్ చేయండి

చాలీచాలని వేతనంతో ఇబ్బంది పడుతున్న పీటీఎస్‌లు

నవతెలంగాణ-నంగునూరు





ఏళ్ల తరబడి వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైం స్లీపర్ల పర్మినెంట్ ఆశలు అడియాసలే అవుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో దాదాపు 300 మంది వరకు పార్ట్ టైం స్వీపర్లు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో 165 మంది పీటీఎస్‌లు విధులు నిర్వర్తిస్తున్నారు. ఉపాధ్యాయులతో సమానంగా ఉదయం నుంచి పనులు చేస్తున్నప్పటికీ చాలీచాలని జీతాలతో పార్ట్ టైం స్వీపర్లు అవస్థలు పడుతున్నారు. మొదట యాభై రుపాయాల జీతంతో ప్రారంభమైంది. సంవత్సరానికి 100 పెంచుతూ వెయ్యి రూపాయల వరకు చేశారు. పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో నెలకు పార్ట్ టైం స్వీపర్లకు రూ.1500 జీతాన్ని అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు చేస్తున్నప్పటికీ ఈ జీతంతో ఎలా బతికేదని ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి పలుమార్లు విన్నవించారు. 25 సంవత్సరాల నుంచి విధులు నిర్వర్తించినప్పటికీ పర్మినెంట్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ కొంత మంది తనువు చాలించారు. వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదు. కొత్తగా అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం పర్మినెంట్ చేయకుండా నెల వేతనాన్ని రూ.4 వేలకు పెంచారు. ఇవి కూడా ఏ మాత్రం సరిపోవడం లేదంటూ పలమార్లు మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. రెండవసారి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పీటిఎస్ ల నెల జీతం రూ.4000 నుంచి రూ.5200లకు చేశారు. పార్ట్ టైం స్వీపర్లను పర్మినెంట్ చేస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. దీంతో ఆశలు పెరిగాయి. ఏదో ఒక రోజు పర్మినెంట్ చేస్తారని ఆశతో వేచి చూస్తూ పాఠశాలల్లో పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే వేతనం సరిపడక వారి పిల్లలను ఏదో రకం పనులకు పంపిస్తున్నారు. చాలావరకు వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైం స్వీపర్లు వికలాంగులే ఉన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలల్లో అటెండర్ పనులు సైతం మీరే చేస్తున్నారు. వీరి పిల్లలు చాలావరకు పదో తరగతి లోపే చదివిన వారు ఉన్నారు. ఉన్నత చదువులు చదివించలేక ఇబ్బందులు పడుతున్నామని పార్ట్ టైం స్వీపర్ల డివిజన్ నాయకులు కట్కూరి యాదగిరి, జంగిటి రాములు వెల్లడించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పార్టు టైం స్వీపర్లను పర్మినెంట్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

అంధత్వ నివారణకు కంటి వెలుగు



నవ తెలంగాణ -గజ్వేల్

అందుత్వ నిర్వాణకే కంటి వెలుగు పరీక్షలు ప్రభుత్వం నిర్వహిస్తుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. గజ్వేల్ ఐఓసి కార్యాలయం సి బ్లాక్ లో సోమవారం మున్సిపల్ ఇండోర్, ఔట్ డోర్ సిబ్బందికి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అందరి యోగక్షేమాలు కోరే అపార భగీరథడు, అలాగే సీఎం కెసిఆర్ మానస పుత్రిక కంటి వెలుగు కార్యక్రమం అని ప్రతి ఒక మున్సిపల్ సిబ్బంది కంటి పరీక్షలు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విద్యా ధర్, వైస్ చైర్మన్ జాకీయుద్దీన్,కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల కోసం భాషా పండితుల ఆత్మ గౌరవ పోరాటం

ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూపులు

నవ తెలంగాణ - సిద్దిపేట

మాతృభాష బోధకులుగా భాషా పండితులు పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పుడు తీరుతాయోనని, సరియైన గౌరవం కోసం పండితుల లోకం వేయికళ్లతో ఎదురుచూస్తోంది. సెకండరీ గ్రేడ్ హొదాతో స్కూల్ అసిస్టెంట్ స్థాయి భోధన చేస్తున్న పండితులకు అదనంగా నెలకు రూ.150 మాత్రమే చెల్లిస్తున్నారు. ఇది వారిని అవమానించడమే. విద్య హక్కు చట్టం ప్రకారం ఉన్నత పాఠశాలలో భాషలు, ఆప్షనల్ సబ్జెక్టులకు తప్పనిసరిగా స్కూల్ అసిస్టెంట్ లే ఉండాలి. ప్రాథమిక స్థాయిలో ఎస్ జి టి కేడర్ ఉండాలని చెప్పింది. అందుకు విరుద్ధంగా కేవలం భాషల విషయంలో గ్రేడు 2బాషా పండితులతో పై స్థాయి తరగతులకు భోధన చేయిస్తూ సెకండరీ గ్రేడు స్థాయి హొదాను, జీతాన్ని ఇవ్వడం నిజంగా హాస్యాస్పదమే. ద్వితీయ శ్రేణి భాషా పండితులుగా నియామకమైనటువంటి వారు ఎలాంటి పదోన్నతులు పొందకుండా అలానే విరమణ చేస్తున్నారు.అదే ఎస్జిటి ఉద్యోగం పొందిన వారు అతి తొందరలోనే స్కూల్ అసిస్టెంట్ గా, ప్రధానోపాధ్యాయులుగా ప్రమోషన్లు పొంది పదవీ విరమణ చేస్తున్నారు. ఈవిధంగా సమానమైన కేడర్‌కు రెండు రకాల రూల్స్ ఉండడం భాషా పండితులకు శాపమైంది. ఇది పండితులకు అవమానకరంగా భావించి, పండితులకు వెంటనే స్కూల్ అసిస్టెంట్‌గా ఉన్నతీకరణ చేయాలని దశలవారీగా ఉద్యమాలు చేశారు. డిగ్రీ స్థాయిలో తెలుగును ప్రత్యేకమైన సబ్జెక్టుగా చదివి ఒక ఏడాది పండిత శిక్షణను భాషలలో చేసిన వారిని విస్మరించి, కేవలం పదోన్నతుల కోసం పీజీ తెలుగు చేసిన యస్ జి టి వారిని స్కూల్ అసిస్టెంట్లుగా నియమించడం చాలా బాధాకరం. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వరుసగా 2017, 2019, 2021లో భాషా పండితుల పట్ల సవతితల్లి ప్రేమతో పండిత పోస్టులను ఉన్నతీకరిస్తున్నట్లు ఆర్భాటంగా ప్రకటనలు చేయించి ఓట్లు దండుకొని, తీరా సమస్యను మళ్లీ మొదటికి తీసుకురావడం సర్వసాధారణమైంది. భాషా పండితులకు ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా అర్హత లేదు. సెకండరీ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ ఆప్షనల్ సబ్జెక్టులుగా ప్రమోషన్ పొందే అవకాశం ఉంది. ఇది చాలదన్నట్టు పీజీలో భాషలు చేసి స్కూల్ అసిస్టెంట్ తెలుగుగా పదోన్నతులు తీసుకుంటూ గ్రేట్ 2 భాషా పండితులకు అవరోధంగా నిలిచారు. ఇది భాషా పండితుల ఎదుగుదలకు ప్రధానమైన అడ్డంకిగా మారింది. పలు ఉపాధ్యాయ సంఘాలు కూడా భాషా పండితుల సమస్యలను పట్టించుకోవడం లేదు. భాష పండితుల మేరకు ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 2021లో భాషలు భాషేతర్లకు ప్రత్యేకమైన సర్వీస్ రూల్స్ జీవో 2, 3 విడుదల చేసింది. దీని ప్రకారం భాషలు చదివినవారు ఇతర సబ్జెక్టుల్లోకి ఇతరులు భాషల సబ్జెక్టుల్లోకి రాకూడదనేది ప్రధానమైన అంశం. దీనిని ఫోకస్ చేస్తూ సెకండరీ ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడం, భాషా పండితుల పదోన్నతులు ఆగిపోవడం జరిగింది. వారి ఆశలు అన్ని అడియాశలైనవి. ఎన్నో పోరాటాల ద్వారా, మంత్రులను, అధికారులను , కలిసి భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్గ్రేడ్ చేయాలనే లక్ష్యంతో విన్నపాలను విన్నవించుకున్న పరిస్థితి. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా భాషాభిమాని, స్వయంగా కవి అయిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రాష్ట్రపతి సాక్షిగా, లక్షల మంది జనం ముందు మాతృభాషను బోధించే భాషా పండితులను పక్షం రోజుల్లో స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిస్తామని చెప్పారు. ఇది భాషా పండితులకు ఎనలేని సంతోషాన్ని కలుగచేసింది. దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదన్నట్లు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయకపోవడం ఫలితంగా భాషా పండితుల ఆశలు అడియాశలైనవి. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భాషా పండితుల పదోన్నతుల విషయం క్రరీలో కరివేపాకు లాగా అయ్యింది. ఎన్నికల ముందు హడావుడి చేస్తూ ఏదో ఒక జీ వో తీసుకురావడం, అది ఆచరణ సాధ్యం కాకపోవడం, కోర్టులకు వెళ్లడం ఇది పండితులను తీవ్రమైన నైరాశ్యంలోకి నెట్టివేసింది. ఇటీవల హైదరాబాద్, రంగారెడ్డి , మహబూబ్ నగర్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రధాన సంఘాలు ఎన్నికల్లో లబ్ధి పొందడానికి హైస్కూల్లో బోధించే భాషా పండితులు ఓటర్లుగా ఉన్నందున మళ్లీ మభ్య పెట్టడానికి పండితుల పదోన్నతుల అంశాన్ని ఓట్ల రూపంలో మలుచుకోవడానికి హడావుడిగా ప్రభుత్వం చేత పదోన్నతులు బదిలీలు ఇస్తున్నట్లు ప్రకటన చేయించారు. ఇందులో కేవలం కోర్టు కేసు కారణంగా భాషా పండితులకు అప్గ్రేడ్ పోస్టులు ఇవ్వడం లేదని చెప్పడం విస్మయానికి గురి చేసింది. ఇకనైనా ఉద్యోగ ప్రధాన ఉద్యోగ సంఘాలు అధికారులు భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్లుగా గుర్తించే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి చేసి, ముఖ్యమంత్రి హామీ నెరవేరేలా కృషి చేయాలని సమస్త భాషా పండితుల లోకం కోరుకుంటున్నది. దశాబ్దాల పోరాటానికి ముగింపు పలకవలసిందిగా వేడుకుంటున్నారు. ఆత్మగౌరవ పోరాటంగా భావించే భాషా పండితుల సమస్యను సాధ్యమైనంత వరకు తొందరగా పరిష్కరించి గౌరవంతో కూడిన పదోన్నతులు ఇవ్వాలని కోరుకుంటున్నారు. త్వరలో రాబోయే బదిలీలు ప్రమోషన్ల షెడ్యూల్లో భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతులు కల్పించాలనీ, లేనిపక్షంలో తొమ్మిది, పది తరగతుల బోధన ఆపివేస్తామని ఇప్పటికే పండితులు నిశ్చయించుకున్నారు. దీని ద్వారా పదవ తరగతి విద్యార్థులకు ముఖ్యంగా తీవ్రంగా నష్టం వాటిల్లే అవకాశం ఉంది. కాబట్టి అధికారులు చిత్తశుద్ధితో న్యాయబద్ధంగా భాష పండితుల సమస్యను తీర్చాలని సమస్త పండిత వర్గం కోరుకుంటుంది. సెకండ్‌గ్రేడ్ భాషా పండితులు తమకు పదోన్నతులు కల్పించడం లేదని, దీంతో తాము బోధించే పాఠశాలల్లో 9, పదో తరగతుల విద్యార్థులకు పాఠాలు బోధించమని భాషాపండితులు హెచ్ఎంలకు వినతిపత్రం అందజేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇటీవల అంబేద్కర్ విగ్రహాలకు కూడా వినతిపత్రాలు సమర్పించారు.

బాధాకరం



ఎన్నో సంవత్సరాల ఎదురుచూపు తరవాత నిర్వహిస్తున్న పదోన్నతుల షెడ్యూల్ లో భాషాపండితులకు స్థానం కల్పించకపోవడం బాధాకరం. హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ స్థాయి ఉపాధ్యాయలతోనే బోధన చేయించాలనే విద్యాహక్కుకు తూట్లు పొడుస్తూ భాషాపండితులతో వెట్టిచాకిరీ చేయించుకుంటూ, ఇప్పుడు మొండిచేయి చూపడం అన్యాయం. గతంలో ఉన్నత పాఠశాలలలో కొత్తగా ఆంగ్లం, పీజిక్స్ స్కూల్ అసిస్టెంట్ పోస్టులను సృష్టించి అప్పటికే ఉన్న భాషాపండిత పోస్టులను ఉన్నతీకరించకుండా, తీవ్ర అన్యాయానికి గురిచేసారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లుగా జీ ఓ లైతే వచ్చాయి కానీ, అమలుకావడం లేదు. అధికారుల చిత్తశుద్ధిలేమితో దశాబ్దాలుగా ఒకే స్థాయిలో పనిచేస్తూ రిటైర్ కావాల్సిన అగత్యం ఏర్పడింది.


– గుళ్లపల్లి తిరుమల క్రాంతికృష్ణ, ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

తెలుగు పోస్టులు భర్తీ చేయాలి



ముఖ్యమంత్రి హామీ మేరకు వెంటనే భాష పండితులకు స్కూల్ అసిస్టెంట్ హొదా కల్పించాలి. ఇటీవల విడుదల చేసిన పదోన్నతుల షెడ్యూల్లో భాష పండితులకు అవకాశం కల్పించాలి. ప్రాథమిక పాఠశాలలో తప్పనిసరిగా తెలుగు పోస్టులను భర్తీ చేయాలి.

– యాదవరం చంద్రకాంత్ గౌడ్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఉపాధ్యక్షులు



హెూంగార్డు రాజ్‌కుమార్‌కు అదనపు ఎస్పీ సత్కారం



నవతెలంగాణ-సంగారెడ్డి

గత 30 ఏండ్లుగా పోలీసు శాఖకు సేవలందించిన హెూంగార్డు రాజ్ కుమార్ రిటైర్మెంట్‌ను పురస్కరించుకొని జిల్లా అదనపు ఎస్పీ టి. ఉషా విశ్వనాథ్ సోమవారం శాలువాతో ఘనంగా సత్కరించి వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. హెూంగార్డ్ రాజ్ కుమార్ పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని.. శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.పోలీస్ శాఖ తరపున అతనికి ఎల్లవేళలా సహాయ, సహకారం అందింస్తామన్నారు. ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ మహేష్ గౌడ్, ఆర్ఐ రామారావు, హెూంగార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పత్తి కుప్పలకు మంటలు



- ముగ్గురు రైతులకు తీవ్ర నష్టం

నవతెలంగాణ-న్యాల్‌కల్

షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి రేకుల షెడ్డులో ఉన్న ముగ్గురి రైతుల పత్తి కుప్పలకు మంటలు అంటుకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చినిగేపల్లి గ్రామ శివారులోని రైతు వాసర్ శివారెడ్డికి చెందిన పొలంలో గల రేకుల షెడ్డులో ఆయనతోపాటు రైతులు నరసప్ప, బాసగౌడలు పత్తిని నిల్వ చేశారు. అయితే సోమవారం మధ్యాహ్న సయమంలో షార్ట్ సర్క్యూట్ జరిగి పత్తి కుప్పల్లో మంటలు చెలరేగాయి. కాగా ముగ్గురిది కలిపి 307 క్వింటాళ్ల పత్తి ఉండగా.. అందులో 30 శాతం మేరకు పత్తి దగ్గమైందని బాధిత రైతులు వాపోతున్నారు. అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి.. న్యాయం చేయాలని కోరుతున్నారు. కాగా ఘటనా స్థలాన్ని హద్నూర్ ఎస్సై వినయ్‌కుమార్ పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

అన్ని వర్గాలకు ఆశాజనకంగా బడ్జెట్



నవతెలంగాణ-జహీరాబాద్

2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అన్ని వర్గాలకు ఆశాజనకంగా ఉంది అని జహీరాబాద్ ఎమ్మెల్యే కోనింటి మాణిక్ రావు అన్నారు. సోమవారం ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు రాష్ట్ర సర్కారు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా.. మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి అందజేత



నవతెలంగాణ-పటాన్‌చెరు

నిరుపేదలకు ఆపత్కాలంలో మెరుగైన వైద్య చికిత్స అందించడంలో సీఎం సహాయనిధి వరప్రదా యనిగా నిలుస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాలిటీకి చెందిన జ్యోతి కుమారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా లక్ష రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది. ఆ ఎల్ఓసీని జ్యోతి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సోమవారం అందచేశారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మండలంలో జాబ్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరూ ఉపాధి హామీ పనులు చేసుకోవచ్చన్నారు. 37 గ్రామాల్లో ఉపాధి హామీ చట్టం పనులు ప్రారంచినట్టు తెలిపారు. జాబ్‌కార్డ్ లేని వారు సెక్రటరీ, సర్పంచ్‌ను సంప్రదించాలన్నారు.

9, 10వ తేదీల్లో సుకన్యా సమృద్ధి ఖాతా మేళాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఢిల్లీ లో జాతీయ స్థాయి స్టాంప్‌ల ప్రదర్శనలో భాగంగా సంగారెడ్డి డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో తపాల శాఖ ఆధ్వర్యంలో సుకన్యా సమృద్ధి ఖాతా మేళాలను ఈనెల 9,10వ తేదీల్లో నిర్వహిస్తున్నట్టు పోస్టల్ ఎస్పీ ఎస్‌వీఎల్ఎన్ రావు తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు సుకన్య సమృద్ధి అకౌంట్ ఖాతాలు తెరిచి బాలికల బంగారు భవిష్యత్తుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని పదేండ్ల లోపు ఆడపిల్లలు కలిగిన తల్లిదండ్రులు సద్వినియోపరుచుకోవాలన్నారు. సుకన్య ఖాతాలకు కేంద్ర ప్రభుత్వం 7.6 శాతం చక్ర వడ్డీ చెల్లిస్తుందని, అలాగే జమ అయిన సొమ్ముకు ఆదాయపు పన్ను మినహాయింపు పొందవచ్చని సూచించారు. అన్ని తపాలా కార్యాలయాల్లో కేవలం రూ.250 చెల్లించి సుకన్యా సమృద్ధి అకౌంట్ ఖాతా ప్రారంభించవచ్చన్నారు. సుకన్య ఖాతా ఓపెన్ చేయడానికి పాప జనన ధ్రువీకరణ పత్రం, తల్లి లేదా తండ్రి ఆధార్ కార్డు జిరాక్స్, పాన్‌కార్డు జిరాక్స్, తల్లి లేదా తండ్రి మూడు ఫోటోలు వుంటే చాలన్నారు. గరిష్టంగా ఒక కుటుంబంలోని ఇద్దరు ఆడపిల్లలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. అర్హులైన వారు ఈ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు.

పుస్తెలతాడు దొంగలించిన వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-సంగారెడ్డి

పుస్తెలతాడు దొంగలించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్టు సంగారెడ్డి పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి పట్టణంలోని బాబానగర్‌కు చెందిన సువర్ణ రాణి ఈనెల 4న పని నిమిత్తం పాత బస్టాండుకు వెళ్లి తిరిగి ఇంటికి నడుచుకుంటూ బయల్దేరింది. ఈ క్రమంలో ప్రభుత్వ దావాఖానా సమీపంలో గల దీన్ ధార్‌ఖాన్ మజీద్‌కు ఎదురుగా రాగానే.. సుమారు మధ్యాహ్నం 1:15 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి వెనుకాల నుంచి ఆమె మెడలో నుంచి రెండు వరుసల పుస్తెలతాడు ఎత్తుకెళ్లాడు. సీసీటీవీ ఆధారంగా పోలీసులు కేసును ఛేదించారు. నిందితుడు కొండాపూర్ మండలం చర్లగోపులారం గ్రామానికి చెందిన శ్రీకాంత్‌గా గుర్తించారు. నిందితుడిని అరెస్టు చేసి.. రిమాండ్‌కు పంపినట్టు తెలిపారు. కేసు ఛేదనంలో కృషిచేసిన సిబ్బందికి అభినందనలు తెలిపారు.

కప్పానగర్‌లో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-ఝరాసంగం

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కుప్పానగర్ సర్పంచ్ లక్ష్మీబాయి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కుప్పానగర్‌లో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు వినిగించుకోవాలన్నారు. డాక్టర్. మధులత, ఆప్తమల్టిస్ట్ రమేష్, ఉపసర్పంచ్ రవి, ఎంపీటీసీ శంకరమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,వార్డు సభ్యులు చంద్రశేఖర్, రాంపూర్ మానెప్ప, నాగమణి, నర్సమ్మ, కేశన్న, నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-జోగిపేట

ఐకేపీ వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వీఓఏల సంఘం అందోల్ మండల అధ్యక్షులు మల్లయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అందోల్ మండల సమాఖ్య ఏపీఎం మాణిక్యంకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐకేపీ వీవీఏల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్‌లోని సుందరయ్య పార్కు వద్ద ఈనెల 10, 11 తేదీల్లో మహా ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలిపారు. కనీస వేతనం రూ.26000 వేలు ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమాసౌకర్యం కల్పించాలని, ఆన్లైన్ వర్క్ రద్దు చేయాలనీ, గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెలా రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించాలని, సెర్ప్ నుండి ఐడీ కార్డులు ఇవ్వాలని కోరారు. వీఓఏలు విజయ, స్వప్న, సునీత, సువర్ణ, సుప్రియ, వీరమని, హర్ష లక్ష్మి మానస, లియాకత్ అలీ, ఆంజనేయులు, ఫాహీం, రేణుక, భాగయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట 16వ వార్డులో కంటి వెలుగు శిబిరం



నవతెలంగాణ- సదాశివపేట

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సదాశివపేట పట్టణంలోని 16వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ పథకం ద్వారా ప్రజలందరికీ ఉచితంగా కంటి పరీక్షలు చేయడమే కాకుండా.. అవసరం ఉన్న వారికి ఉచితంగా అద్దాలు కూడా ఇస్తు న్నారన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. కిష్టారెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

టోల్‌ట్యాక్స్‌లో మినహాయింపు ఇవ్వాలి

- చుట్టూ 20 కిలోమీటర్ల మేర వాహనాలకు ఫ్రీ పాసులివ్వాలి
- తాడుదాన్‌పల్లి టోల్‌ప్లాజా వద్ద ప్రజల ఆందోళన
- జాతీయ రహదారి దిగ్బంధం.. గంటల కొద్ది నిలిచిన వాహనాలు
- ఎట్టకేలకు దిగొచ్చిన టోల్‌ప్లాజా యజమాన్యం





నవతెలంగాణ-పుల్కల్

టోల్‌ప్లాజా నిర్మాణంలో విలువైన భూములను కోల్పోయిన తమకు టోల్‌ట్యాక్స్‌లో మినహాయింపు ఇచ్చి.. ఫ్రీ పాసులు ఇవ్వాలని సంగారెడ్డి జిల్లా పుల్కల్ ఉమ్మడి మండల ప్రజలు చౌటకూర్ మండల పరిధిలోని తాడుదాన్‌పల్లి గ్రామ శివారులో నూతనంగా నెలకొల్పిన టోల్‌ప్లాజా వద్ద సోమవారం ధర్నాకు దిగారు. అలాగే పలుచోట్ల అండర్ బ్రిడ్జిలను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుస ుకున్న టోల్‌ప్లాజా యజమాన్యం భారీ పోలీసు బలగాలను దింపారు. అయినప్పటికీ ప్రజలు ఏమాత్రం వెనుకడుగు వేయకుండా వందల సంఖ్యలో ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి బైటాయించారు. దీంతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ ఈ ధర్నా కొనసాగింది. సమస్యలు పరిష్కరించే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని ప్రజలు స్పష్టం చేశారు. పరి స్థితి ఉధృతంగా మారడంతో హైవే యజమాన్యం మరియు టోల్‌ప్లాజా యజమాన్యం దిగివచ్చి మండల ప్రజలతో చర్చ లు జరిపారు. కాగా ఎటు 20 కిలో మీటర్ల వరకు తమ వాహ నాలకు ఫ్రీ పాసులు ఇవ్వాలని, అలాగే సుల్తాన్పూర్, తాడ్‌దా న్‌పల్లి, న్యూ ఉన్నాపూర్ వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలు, సుల్తా న్పూర్ నుండి శివంపేట వరకు సర్వీ సు రోడ్డును ఏర్పాటు చేయాలని.. ఇలాంటి 20 రకాల డిమాండ్‌లను ప్రజలు యా జమాన్యం దృష్టికి తీసుకు వచ్చారు. వారం రోజులు గడువు ఇస్తే ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరి స్తామని యాజమాన్యం తెలిపింది. దీనికి ప్రజలు అంగీకరిం చకుండా నిరసనను కొనసాగించారు. పోలీసులు బలవం తంగా లేపడానికి ప్రయ త్నం చేయడంతో.. ఆగ్రహించిన రైతులు జేసీబీ సాయంతో రోడ్డును తవ్వడానికి ప్రయత్ని ంచారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో ధర్నా రసాభా సగా మారింది. సంగారెడ్డి డీఎస్పీ రవీంద్రారెడ్డి హుటాహు టిన ఘటనా స్థలానికి చేరు కొని ఇరువురిని సముదాయిం చారు. కాగా వారం రోజుల్లోగా సమస్య పరిష్కారం కాకుంటే మళ్లీ పెద్ద ఎత్తున ఆందో ళనలకు దిగుతామని హెచ్చరించి ప్రజలు ఆందోళన విరమి ంచారు. అన్ని పార్టీల నాయకులు, బజరంగ్దళ్ నాయకులు, అన్ని యువజన సంఘాల నాయకులు, వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.



పెంచిన ఆస్తి పన్ను తగ్గించాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

సామాన్య ప్రజలపై అధిక పన్నులు వేసి నడ్డి విరుస్తున్నారని.. పెంచిన ఆస్తి పన్నును వెంటనే తగ్గించాలని కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డికి సోమవారం విన్నవించారు. బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. గత సంవత్సరం కట్టిన వారికి సైతం మళ్లీ ఏరియర్స్ పేరుతో అధిక పన్నులు వసూలు చేయ ుడంతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్‌కి ఫోన్ చేసి పన్ను విషయంపై ఆరా తీశారు. పెంచిన పన్నులను తగ్గించి సామాన్య ప్రజల కు న్యాయం చేయాలని జిల్లా అధికారులకు మున్సిపల్ ప్రజల తరఫున కోరారు. కౌన్సిలర్లు గోపాలమ్మ, రాధా, చంద్రయ్య, నాయకులు రాజ్ గోపాల్ (బీఆర్ఎస్ బొల్లారం మున్సిపల్ ఉపాధ్యక్షులు), దేవేందర్‌రెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాన వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-జోగిపేట

అందోల్, జోగిపేట మున్సిపల్ అధికార బీఆర్ఎస్ కౌన్సిలర్లు సోమవారం జిల్లా కలెక్టర్ శరత్‌ను కలిసి అవిశ్వాస తీర్మాన వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కౌన్సిలర్లు అందరూ వెళ్లి కలిశారు. మున్సిపల్ కౌన్సిలర్లు దుర్గేష్, చందర్, నాగరాజు, భవాని, భారతి, సుమిత్ర, మాధవి, భాగ్యలక్ష్మి, ప్రవీణ, జాకియ సుల్తానాలు కలెక్టర్‌ను కలిశారు. మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మెన్ ప్రవీణ్‌లపై అవిశ్వాస తీర్మాన కాపీలను అందజేశారు. మున్సిపల్‌కు సంబంధించిన వివరాలు ఆయనకు అందజేశారు. మున్సిపల్ పాలకవర్గ సంఖ్య, చైర్మన్, వైస్ చైర్మెన్‌ల పేర్లను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్కు అందజేసిన కాపీలను అందోల్ - జోగిపేట మున్సిపల్ కమిషనర్ రవిబాబు కు కూడా స్థానిక కార్యాలయంలో సాయంత్రం పైన ఉన్న వారితోపాటు మరో కౌన్సిలర్ ధనలక్ష్మిలతో కలిసి అందజేశారు. తీర్మాన కాపీలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు నిర్ణయం తీసుకుంటామని హామీనిచ్చినట్లు కౌన్సిలర్లు తెలిపారు.

సింగూర్ కాల్వలకు మరమ్మతులు చేపట్టాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పంట పొలాలు మునగకుండా.. సింగూర్ కాల్వలకు మరమ్మతులు చేయాలని ఫోరమ్ ఫర్‌బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శరత్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేంద్ర మాట్లాడుతూ.. అందోల్ మండలం చందమ్‌పేట గ్రామం నుండి సైబన్‌పేట వైపు వెళ్ళే సింగూర్ కాల్వలో మట్టి పేరుకుపోయి అనేక చోట్ల గండ్లు పడ్డాయన్నారు. దీంతో పక్కనున్న పంట పొలాలన్నీ నీట మునుగుతున్నాయన్నారు. వెంటనే సింగూర్ కాల్వల్లో పేరుకు పోయిన మట్టిని పూడిక తీయాలని, నీటి ప్రవాహం నియంత్రణ కోసం కాల్వ పై సెట్టర్ వాల్ ఏర్పాటు చేసి నీటి వృద్ధుని నియంత్రించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. చెరువు, కుంటలకు వెళ్ళే కాల్వలను మరమ్మతు చేసి వాటిల్లో పూర్తి స్థాయిలో నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చందమ్‌పేట గ్రామ రైతులు హనుమాదాస్, రామ స్వామి, శంకరయ్య పాల్గొన్నారు. అనంతరం నీటి పారుదల విభాగం సంగారెడ్డి సర్కిల్ ఎస్ఈకి వినతిపత్రం అందజేశారు.

రాష్ట్రంలో దొరల పాలన సాగుతోంది



నవతెలంగాణ-పుల్కల్

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. దొరల పాలన సాగుతోందని మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ అన్నారు. పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని శివంపేట గ్రామంలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాటాడారు. రాష్ట్ర ప్రభుత్వం వేల ఎకరాల భూములను కబ్జా చేయడమే కాకుండా భూ దందాలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. ప్రభుత్వం తమ కుటుంబ స్వలాభం కోసమే పనిచేయడం దురదృష్టకరమన్నారు. ఆందోల్ నియోజకవర్గంలో తాము చేసిన అభివృద్ధి పనులే నేటికీ గుర్తించి పోయేలా ఉన్నాయన్నారు. సింగూరు ప్రాజెక్టు ఎడమ కాలువ పనులు పూర్తి చేసి ఆందోల్ నియోజకవర్గ రైతులకు 40,000 ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత తమదేనన్నారు. ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, ఒకే ఇంట్లో భార్యాభర్తలకు పెన్షన్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, రైతులకు రుణమాఫీ లాంటి ఎన్నో అమలు చేశామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీ చౌటకూర్ మండలాధ్యక్షులు నత్తి దశరథ్, పుల్కల్ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సుభాష్ రెడ్డి, రాంచంద్రారెడ్డి, శివంపేట సర్పంచ్ రాజిరెడ్డి, వెండికోల్ సర్పంచ్ పల్లవి జయరామ్ రెడ్డి, శివంపేట ఎంపీటీసీ కిరణ్ గౌడ్, నాయకులు లక్ష్మారెడ్డి, బాల గౌడ్, దుర్గయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఇంపాక్ట్' విద్యార్థుల జీవితాల్లో ఎంతోమార్పు



నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల జీవితాలు మార్చేందుకు ఇంపాక్ట్ నిర్వహిస్తున్న వ్యక్తిత్వ వికాస తరగతులు ఎంతో ఉపయోగపడతాయని జహీరాబాద్ డీఎస్పీ వి.రఘు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని అల్లిపూర్ ఆర్ఎల్ కన్వెన్షన్‌లో సోమవారం ఇంపాక్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండ్రోజుల వ్యక్తిత్వ వికాస తరగతులను డీఎస్పీ జ్యోతి ప్రజల చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రెండ్రోజులపాటు జరిగే ఈ తరగతులు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ తరగతులు వినేందుకు వేల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని.. అలాంటిది జహీరాబాద్ పట్టణానికి చెందిన నిర్వాహకులు ఈ తరగతులను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. గంప నాగేశ్వరరావు దేశ విదేశాల్లో వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులను నిర్వహిస్తారని.. ఆయన వద్ద శిక్షణ పొందిన వారు ఈరోజు వివిధ హెూదాల్లో, వివిధ దేశాల్లో స్థిరపడ్డారన్నారు. సమాజ సేవ కోసం చేస్తున్న ఈ కృషి ఎంతో అభినందనీయన్నారు. గంప నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేవలం పట్టణ ప్రాంతాలకు చెందిన ఈ కార్యక్రమాలు మారుమూల ప్రాంతమైన జహీరాబాద్‌లో కూడా నిర్వహించాలని.. స్థానికులతో కలసి రెండ్రోజుల పాటు ఈ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. వీటి ద్వారా విద్యార్థుల భవిష్యత్తు మారిపోయే ఆస్కారం ఎంతగానో ఉందని అన్నారు. మొదటి రోజు అధ్యాపకులు యండమూరి దేవేందర్, వేణుగోపాల్, వేణు కళ్యాణ, సుధీర్ లు తరగ తులను బోధించారు. నిర్వాహకులు మారుతీ రావు ,నారా యణ, వంశీ, శ్రీనివాస్ రెడ్డి, అన్వేష్, శ్రీనివాస్, అంజయ్య, హేమానంద్ ,భాస్కర్ యాదవ్, అనంత నవీన్ కుమార్ లతోపాటు వివిధ కళాశాలల ప్రిన్సిపల్ కృష్ణమాచారి, సుమ లత హరి కుమార్ నాగన్న, చిన్న భాను, శాంతకుమార్ పాల్గొన్నారు.

పోటీ నుంచే సృజనాత్మకత వస్తుంది



నవతెలంగాణ-పటాన్‌చెరు

సృజనాత్మకత లేదా ఏదైనా ఒక కళారూపం పోటీ నుంచి వస్తుందని, అది ఏ సందర్భంలో ఎక్కడ, ఎవరు, ఎలా రాశారు అనే దాని గురించి ప్రత్యేకంగా చెబుతుందని 'బీబీల గది' (బీబీస్ రూమ్) రచయిత్రి నజియా అక్తర్ అన్నారు. హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించిన 'నారీ కి కలమ్ సే' (మహిళా రచయితల సంబరాలు)లో ఆమె అతిథిగా పాల్గొన్నారు. గీతం స్టూడెంట్ లైఫ్ సౌజన్యంతో మహిళా లీడర్స్ ఫోరం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 'బీబీస్ రూమ్' పుస్తక రచనాను భవాలను ఆమె విద్యార్థులతో పంచుకున్నారు. తాను హైదరాబాద్ సంస్థాన అధికార మార్పిడిపై లోతైన పరిశీలన చేపట్టానని, ఆ క్రమంలోనే అప్పట్లో మహిళా రచయితలు, వారి రచనల గురించి తెలిసినట్లు నజియా చెప్పారు. విభజన సమయంలోని మహిళా సాహిత్యం తనకు పెద్దగా లభించలేదని, అయితే కొందరు వారి ఇళ్లలో ఉన్న రచనలను తనతో పంచుకోవడం ప్రారంభించారని, అలా అధికార మార్పిడి సమయంలో మహిళల జీవనం ఎలా ఉండేది, వారి సృజనాత్మక రచనల గురించి తెలిసిందన్నారు. అలా ఆయా కుటుంబాల్లోని తల్లులు, సోదరీసుఱులు, అమ్మ మ్మలు ఉర్దూ భాషలో, గద్య రూపంలో రాసిన 150 పుస్త కాలను తాను అధ్యయనం చేసినట్లు తెలిపారు. హైదరా బాద్ సంస్థానం రాచరిక వ్యవస్థ కావడం వల్ల హైదరాబాద్ ఉర్దూ రచయిత్రుల సాహిత్యం ఉందని చాలామందికి తెలి యదని నజియా చెప్పారు. కొన్ని కారణాల వల్ల సాహిత్య చరిత్రలో కూడా ఉర్దూ మహిళా రచయితల ప్రస్తావన కొంత తక్కువగానే ఉందన్నారు. అయితే తాను ఆనాటి గద్య రచనలను చదివాక, స్త్రీ విద్య, పర్దా వంటి వాటి పై చురుకైన సామాజిక సంస్కరణ ఉద్యమాలు ఆనాటి సమాజంలో ఉన్నట్టు కనుగొన్నానన్నారు. తన పుస్తకంలో జీనత్ సాజిదా, నజ్మా నిఖత్, జిలానీ బానో అనే ముగ్గురు రచయితలపై ప్రధానంగా దృష్టి, సారించినట్టు నజియా అక్తర్ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె జవాబులిచ్చారు.

కృష్ణవేణి విద్యాసంస్థల్లో 'ప్రమాణాలతో కూడిన విద్య'



నవతెలంగాణ-జహీరాబాద్

కృష్ణవేణి విద్యాసంస్థలు రాష్ట్రవ్యాప్తంగా అందిస్తున్న విద్య ప్రమాణాలతో కూడుకున్నదని జహీరాబాద్ డీఎస్పీ వి.రఘు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో జరిగిన 16వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ఉత్తమమైన విద్యను అందించేందుకు సేవా దృక్పథంతో కార్పొరేట్ సంస్థలు జహీరాబాద్ లాంటి మారుమూల ప్రాంతానికి రావడం హర్షించదగ్గ విషయమన్నారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు నాటక ప్రదర్శనలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. విద్యాసంస్థల చైర్మెన్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. తాము సేవా దృక్పథంతో పాఠశాలను ఏర్పాటు చేసి అతి తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామన్నారు. జహీరాబాద్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు 16 ఏండ్లుగా తమకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపల్ మీరా వశిష్ట, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

6.57శాతం నిధులతో విద్యారంగ అభివృద్ధి ఎలా సాధ్యం?



నవతెలంగాణ-సంగారెడ్డి

బడ్జెట్‌లో ప్రభుత్వ విద్యారంగానికి 6.57శాతం నిధులు మాత్రమే కేటాయించారని.. ఈ నిధులతో అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ అన్నారు. విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో స్థానిక ఐబీ నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.2,90,396 మొత్తం బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం రూ.19,093 కోట్లు (6.57శాతం) మాత్రమే కేటాయించడం అన్యాయమ న్నారు. ప్రాథమిక విద్యకు రూ.16,092 కోట్లు ఉన్నత విద్యకు రూ. 3,001 కోట్లతో మొత్తం విద్యారంగం అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. విద్యను కాషాయీకరణ చేసే నూతన జాతీయ విద్యా విధానం-2020ను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలన్నారు. లేనియెడల ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. పీడీ ఎస్‌యూ జిల్లా సహాయ కార్య దర్శి హర్షిత్, డివిజన్ నాయ కులు రామకృష్ణ, వాసు, సంతోష్, పవన్, ప్రకాష్, రవితేజ, నిఖిల్, సాయి, విల్సన్, శ్రీనివాస్ నవీన్, రమేష్, నరేందర్ పాల్గొన్నారు.

కేటాయింపుల్లో సగం కూడా ఖర్చు చేయడం లేదు



నవతెలంగాణ-సంగారెడ్డి

2014 సంవత్సరం నుంచి నేటి వరకు దళితుల సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నప్పటికీ.. వాటిలో సగం కూడా ఖర్చు పెట్టట్లేదని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ ఆరోపించారు. ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద గతేడాది రూ.33,907 కోట్లు కేటాయించగా.. ఈ యేడు రూ.36,750 కోట్లు కేటాయించారని కేవలం రూ.2813కోట్లు మాత్రమే పెంచారన్నారు. దళిత సంక్షేమానికి 2022-2023లో రూ.31,770కోట్ల కేటాయించగా ఈ ఏడాది రూ. 34.475.301 కోట్లు కేటాయించారన్నారు. ఈ మొత్తం కేటాయింపుల్లో 60 శాతం కూడా ఖర్చు చేయలేదన్నారు. ప్రతియేటా కాగితాల్లో పెరుగుతున్న అంకెలను చూసి మురిసిపోవాలా..? అని ప్రశ్నించారు. ఆ నిధులు ఖర్చు చేయకుండా దళిత సాధికారత ఎలా సాధ్యం అవుతుందన్నారు. ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఖర్చు చేయాలన్నారు. దళితుల ఇండ్లు, విద్య ఉపాధి వైద్యం తాగునీరు విద్యుత్ వంటి మౌలిక సమస్యలు ఎలా పరిష్కరిస్తారన్నారు. దళితబంధు కోసం గత ఏడాది కేటాయించిన రూ.17700 కోట్లు ఈ ఏడాది కూడా చెప్పా రన్నారు. నియోజకవర్గానికి 1500 మందికి దళిత బంధు ఇస్తామన్నారని.. అయితే గత నిధులు కూడా విడుదల కాక దళితబంధు నత్త నడకలో ఉందన్నారు. మూడెకరాల భూమి ఊసేలేదన్నారు. దళిత సంక్షేమం కింద 40శాఖలకు కేటా యిస్తున్న నిధులను సక్రమంగా ఖర్చు చేయడం లేదన్నారు. దళితుల ఉచిత విద్యుత్ 200 యూనిట్లకు పెంచి దాని కోసం నిధులు కూడా పెంచాలన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ ఉన్నత విద్య కోసం ఏటా కనీసం 2000మందిని విదేశా లకు పంపాలన్నారు. మొత్తంగా బడ్జెట్ అంకెల్లో పెరుగు తున్నదని.. పెరిగిన దాంట్లో సగం కూడా ఖర్చు చేయన ప్పుడు దళిత సాధికారత సాధ్యం కాదన్నారు. కేటాయించిన ప్రతీ పైసా ఖర్చు చేస్తేనే బడ్జెట్ కు సార్ధకత ఉంటుం దన్నారు.

చింతల్‌గట్టులో స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-కోహిర్

మండల పరిధిలోని చింతలగట్టు ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి పిల్లలకు విద్యాబోధన చేశారు. ప్రధానోపాధ్యాయులు ఏ అనిల్ కుమార్, ఉపాధ్యాయులు వి రాము లు, బి రాము, వై శశికళ, ఎస్ఎంఎల్ చైర్మెన్ ఆనందం పాల్గొన్నారు.

తహసీల్దార్ సుడిగాలి పర్యటన



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో తహసీల్దార్ జేఆర్ స్వామి సోమవారం సుడిగాలి పర్యటనలు చేసి.. ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జహీరాబాద్ పట్టణంలోని పలు మీసేవా సెంటర్‌లతోపాటు పస్తాపూర్‌లోని మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. నాణ్యమైన భోజనం అందించడంతో పాటు విద్యార్థులకు ఏ విధమైన ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. మీసేవా సెంటర్లు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని.. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్సాపూర్



మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన రెండు బాధిత కుటుంబాలకు జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా సోమవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. శివంపేట గ్రామానికి చెందిన సోమసాని ఆంజనేయులు మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5000 ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులు అందజేశారు. అదే గ్రామానికి చెందిన శేరిపల్లి సత్యమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నందున సత్యమ్మను పరామర్శించి ఆసుపత్రి ఖర్చులో నిమిత్తం రూ.5 వేలను జెడ్పీటీసీ అందజేశారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు పోచ గౌడ్, కొండల్, పంబళ్ల సంతోష్, సింహం నాయకులు గౌరీ శంకర్ తదితరులు ఉన్నారు.

అవిశ్వాస తీర్మానం పెట్టాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ లతా విజేందర్ రెడ్డిల పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని జిల్లా కలెక్టర్ శరత్‌కు బోయిని విజయలక్ష్మి చంద్రశేఖర్ వర్గం సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈనెల 4న కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఏవోకు వినతి పత్రం అందజేయగా.. అది చెల్లదని తెలిసి తిరిగి సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కౌన్సిలర్లు విష్ణువర్ధన్, కొత్తపల్లి శ్రీకాంత్, అశ్విన్ కుమార్, అజ్జు, సమీ, తదితరులు ఉన్నారు.

అన్ని వరాఓగలకు మేలు జరిగేలా బడ్జెట్

నవతెలంగాణ-నర్సాపూర్



అసెంబ్లీ సమావేశంలో భాగంగా సోమవారం అసెంబ్లీలో మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా ఉన్నదని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావుకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



నవతెలంగాణ-టేక్మాల్

బోడుమెట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా సోమవారం విధులు నిర్వర్తించారు. ప్రధానోపాధ్యాయులుగా ఎస్.రుక్మిణి, డీఈఓగా పి.యశస్విని, ఎంఈఓగా సైలాని బాబా, డిప్యూటీ ఈఓగా ఏం అఖిల, కలెక్టర్‌గా ముబిన్, ఎస్ఎంసీ చైర్మెన్‌గా కె విజయ్. ఉపాధ్యాయులుగా నందిని, మౌనిక, పూజ, ప్రశాంత్, జశ్వంత్, మధు, నరేష్ సల్మాన్ రాజ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు. పిచ్చయ్య, రాజేశ్వర్, శివ శంకర్, ఇందిరా, అర్చన, రాధిక, రాణి, విద్యార్థులు బోధన తరగతులను పర్యవేక్షించి, ఉత్తమ బోధన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, మెమోంటోలు అందచేశారు.

పాపన్నపేట : మండల పరిధిలోని చికోడ్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. 5వ తరగతి విద్యార్థులు ఎం సంజన ప్రధానోపాధ్యాయులు ఏ సతీష్ డిఇఓ, డి రాఘవేంద్ర ఎంఈఓగా నిహారిక, కీర్తన, నందిని, వర్షిత స్నేహఅంజలి, శ్రీజ, సంగీత, అశోక్, ప్రణయ్ రాజ్, రాహుల్ తదితరులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కిషన్, ఉపాధ్యాయులు అంజనా చారి, ఆనందం జ్యోతి, పద్మ, సిఆర్‌పి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వరి పంటల్లో తెగుళ్లపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

వరిపంటల్లో వచ్చే తెగుళ్లు, వాటి యాజమాన్య పద్ధతులపై మండల పరిధిలోని తిప్పనగుల్ల, నార్లాపూర్ గ్రామాల రైతులకు మండల వ్యవసాయ అధికారి సతీష్ సోమవారం అవగాహన కల్పించారు. అదేవిధంగా కల్వకుంట గ్రామంలో పలు రైతుల పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ యాసంగి సీజన్‌లో ముందస్తుగా అనగా డిసెంబర్ మాసంలో వరి నాట్లు వేసుకున్న పంటకు మోగి పురుగు ఎక్కువ ఆశించి నష్టపరుస్తున్నట్టు గమనించామన్నారు. మోగి పురుగుతో పాటు అక్కడక్కడ రెల్లరాల్చు పురుగు ఉధృతి కూడా ఉన్నదన్నారు. కాబట్టి రైతులు చీడపీడల యాజమాన్య పద్ధతులు చేపట్టాలన్నారు. వరి నాటిన 15 రోజుల లోపు కార్బోఫ్యూరాన్ 3గ్రా గుళికలు 10 కిలోలూ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4గ్రా గుళికలు 8 కిలోలూ లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4గ్రా 4 కిలోల గుళికలు చొప్పున వేసుకోవాలన్నారు. తర్వాత పురుగు ఆశించిన లక్షణాలు గమనిస్తే ప్రొఫెనోఫాస్ 2మి.లీ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిదంగా రెల్లరాల్చు నివారణకు క్లోరోపైరిఫాస్ 2.5 ఎం ఎల్ లేదా క్లోరంట్రానిలిప్రోల్ 0.3 ఎం ఎల్ లేదా ప్రొఫెనోఫాస్ 2 ఎం ఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నార్లాపూర్ సర్పంచ్ అమర సేనా రెడ్డి, ఏఈఓ శ్రీలత, కల్వకుంట రైతుబంధు కోఆర్డినేటర్ రామచంద్రారెడ్డి. రైతులు గోపాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మాధవరెడ్డి, మహేందరు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు భయాన్ని వీడాలి

నవతెలంగాణ-వెల్దుర్తి



పరీక్షలకు సిద్ధమే విద్యార్థులు భయాన్ని ఎలా వీడాలనే విషయాన్ని మెడిటేషన్ స్పీకర్ వి.గోపాల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన విద్యార్థులతో మమేకమై పరీక్షల పట్ల భయాన్ని ఎలా తొలగించుకోవాలి.. ఎలా సంసిద్ధం కావాలి అన్న అంశాలపై మాట్లాడారు. పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టుకోవాలన్నారు. గతంలో చదివిని సబ్జెక్టులను పరీక్షకు ఒకరోజు ముందే మూసేసి సైలెంట్‌గా ఉండి మనసును ఏకీకృతం చేసుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీసీసీబీ రుణాలపై ప్రజలకు అవగాహన



నవతెలంగాణ-వెల్దుర్తి

డీసీసీబీ బ్యాంకు ద్వారా ప్రజలకు ఇచ్చే రుణాలపై సోమవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ సొసైటీ వద్ద బ్యాంక్ మేనేజర్ సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాజాత బృందం ద్వారా డీసీసీబీ బ్యాంకు అందించే రుణాలపై పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంకు చేసే సేవలు, సన్న చిన్న కారు రైతులకు ఇచ్చే సబ్సిడీలపై, గృహ నిర్మాణానికి వివిధ రకాల మోటర్ వెహికల్‌లకు భూములపై ఇచ్చే లోన్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సులభంగా రుణాలు పొందే అవకాశం ఈ బ్యాంకులో సౌలభ్యంగా ఉంటుందని బ్యాంకు మేనేజర్ సుధాకర్ గౌడ్ అన్నారు. మండల ప్రజలు మహిళా సంఘాలు కూడా రుణాలను తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు

వచ్చేనెల 9 నుంచి నందగోకుల్ మల్లికార్జున్ స్వామి జాతర




నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో గల శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం ముహూర్తం ఖరారు చేసినట్టు సంఘం అధ్యక్షులు కృష్ణ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. వచ్చేనెల(మార్చి) 9నుంచి 16 వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయన్నారు. మొదటిరోజు గుడి దగ్గర స్వామివారి మైలపోలు తీయడం, రెండో రోజు లంద కాడికి పోవడం, మూడోరోజు గంగకు పోవడం, నాలుగో రోజు గంపల ఊరేగింపు, ఐదో రోజు శ్రీ మల్లికార్జున స్వామి, మెడలమ్మ, కేతమ్మల వివాహ మహోత్సవం, ఆరో రోజు శ్రీ రేణుకా మాత మునిరాజుల కళ్యాణ మహోత్సవం, ఏడో రోజు ఊరిలో కథ చెప్పడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో పాల్గొని దేవతల కళ్యాణాలను తిలకించాలని కోరుతున్నామన్నారు.

చాల్కీ చౌరస్తాలో ఐమాస్ లైట్ల బిగుంపు

నవతెలంగాణ-న్యాల్‌కల్



చాల్కీ చౌరస్తాలో ఎన్నో ఏండ్లుగా ఐమాస్ లైట్లు వెలగకపో వడంతో స్థానికులు, వ్యారస్తులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీంతో చాల్కీ సర్పంచ్ కవితా చంద్రశేఖర్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి చౌరస్తాలో ఐమాస్ లైట్లను బిగించారు. దీంతో స్థానికులు, వ్యాపారస్తులు, ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేశారు. కాగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు.

మంత్రితో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నీలం మధు

నవతెలంగాణ-పటాన్‌చెరు



తెలంగాణ అసెంబ్లీలో మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుతో కలసి టీఎంఎంఎస్ క్యాలెండర్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ఆవిష్కరించారు. సోమవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగం క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్, గిరిజనాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌లతో కలిసి నీలం మధు శాసనసభ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలు బీఆర్ఎస్ వెంబడే ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పుల్లిమామిడి రాజు, టిఎంఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీను, టిఎంఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లుడు జగన్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బడ్జెట్‌లో పేదల సంక్షేమానికి పెద్ద పీట

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి దిశగా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావుని అసెంబ్లీలో ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌తో కలిసి ఆయనకు నీలం మధు ధన్యవాదాలు తెలిపారు. బీసీలు, షెడ్యూల్ కులాల వారికి వేల కోట్లు బడ్జెట్‌లో ప్రవేశపెట్టా రన్నారు. సొంత స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించుకునేందుకు మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించేలా రూపొందించారన్నారు. మెట్రో రైల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని, అలాగే దళిత బంధు, రైతుకు రుణమాఫీ, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారన్నారని పేర్కొన్నారు.

ఉద్యోగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



నవతెలంగాణ-మెదక్‌రూరల్

ఉద్యోగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని.. అప్పుడే కుటుంబంలో ఆనందం ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా హితవు పలికారు. టీఎస్‌పీఎస్‌సి గ్రూప్ 2, 3,4 ఉద్యోగాలకు ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మూడు మాసాల పాటు ఎస్సి అభ్యర్థులకు ఇచ్చే ఉచిత శిక్షణ ఫౌండేషన్ ప్రారంభించిన అనంతరం జ్యోతిని వెలిగించి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జులైలో జరిగే పోటీ పరీక్షలకు సమయం తక్కువగా ఉన్నందున టి.వి. సినిమా, చరవాణిలకు దూరంగా ఉండి ఈ నాలుగున్నర మాసాలు కష్టపడి చదవాలన్నారు. అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతామన్నారు. నిష్ణాతులైన ఫ్యాకల్టీతో వందమంది అభ్యర్థులకు మూడు మాసాల పాటు శిక్షణతో పాటు రూ.1500 విలువ గల స్టడీ మెటీరియల్ ఇస్తూ ఒక్కో అభ్యర్థికి రూ.6,750ల చొప్పున ప్రభుత్వం స్టైపండ్ ఇస్తున్నదని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి ప్రోగ్రాం డైరెక్టర్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

తక్కువ వడ్డీకే సహకార బ్యాంకు రుణాలు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్, మనోహరాబాద్



వ్యవసాయ, వ్యవసాయతర, చిన్న మధ్యతరహా వ్యాపార రుణాలు గృహ, స్వదేశీ, విదేశీ విద్యా రుణాలు, మహిళా సంఘాలకు తక్కువ వడ్డీకే సకాలంలో రుణాలను అందజేస్తున్నట్టు తూప్రాన్ సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ లలిత తెలిపారు. తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో నాబార్డ్ సౌజన్యంతో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ తూప్రాన్ శాఖ ఆధ్వర్యంలో బ్యాంకు రుణాలపై సోమవారం కళాజాత ప్రదర్శన నిర్వహించారు. సహకార బ్యాంకు ద్వారా రైతులకు చేకూరుతున్న ప్రయోజనాలను ఆటాపాటల రూపంలో కళాకారులు చక్కగా వివరించారు. దీర్ఘకాలిక రుణాల మాఫీ అనేది ఉండదనే విషయాన్ని రైతులు గమనించాలని.. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకుకు సహకరించాలన్నారు. సహకార బ్యాంకు కల్పిస్తున్న ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రైతులు, వ్యాపారులు, మహిళా సంఘాలు అధిక మొత్తంలో ఖాతాలను తెరిచి బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలని ఐకెపి ఏపీఎం రుక్మిణి, ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్‌లు కోరారు. సహకార బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్, వివో ఏ సంతోష, మహిళా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు





నవతెలంగాణ- నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో సోమవారం మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరము మల్లికార్జున స్వామి కళ్యాణము ఘనంగా నిర్వహిస్తారని యాదవుల ఆరాధ్య దైవమైన మల్లికార్జున స్వామి ఆలయం వద్ద జాతర జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి , వైస్ ఎంపీపీ అందే ఇందిరా కొండల్ రెడ్డి, రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ భాదే చంద్రం, ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బాల్రెడ్డి , రామయంపేట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డి శెట్టి రవీందర్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మావురం రాజు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ : నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు హనుమంతపూర్ గ్రామ సమీపంలో గల మల్లన్న దేవాలయ జాతర ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమ య్యా యి. జాతర ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజైన సోమ వారం ఒగ్గు కళాకారులు అగ్ని గుండాల కార్యక్రమం నిర్వహి ంచారు.ఒకటవ వార్డు కౌన్సిలర్ అశోక్ గౌడ్, బీఆర్ నాయకులు మల్లేష్ యాదవ్, ఆంజనే యులు గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. హనుమ ంతపూర్ గ్రామ, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఉన్నారు.

వైభవంగా పీర్ గైబ్ సాహెబ్ ఉర్సు ఉత్సవాలు

- పోటెత్తుతున్న సందర్శకులు
- నేడు అంతరాష్ట్ర కుస్తీ పోటీలు

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని పీర్ గైబ్ సాహెబ్ ఉర్సు ఉత్సవాలు కొన్ని రోజులుగా వైభవంగా జరుగుతున్నాయి. రోజుకో ప్రత్యేక కార్యక్రమంతో ఈ ఉత్సవాలు అందరిని ఆకట్టుకుం టున్నాయి. కాగా జాతరకు సందర్శకుల తాకిడి అధికంగా ఉంటోంది. ఝరాసంఘం, రాయికోడ్, న్యాల్‌కల్ మండ లాల ప్రజలు పెద్ద ఎత్తున జాతరకు తరలివచ్చి మొక్కులు తీర్చు కుంటున్నారు. పాడి పశువులు, రైతులు సుఖసంతో షాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనాలు చేస్తున్నారు. జాతరలో భాగంగా సోమవారం పశువుల అంగడి నిర్వహి ంచారు. కాగా జాతరలో భాగంగా నేడు అంతరాష్ట్ర కుస్తీ పోటీలు జరగనున్నాయి. ఈ మేరకు ఉత్సవ కమిటీ ఆధ్వ ర్యంలో ఏర్పాట్లు చేశారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర పైల్వాన్లు పెద్ద సంఖ్యలో కుస్తీ పోటీల్లో పాల్గొననున్నారు. కుస్తీ పోటీల్లో గెలిచిన వారికి వెండికడియాలు అందజేయనున్నారు.

బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పాదయాత్ర



నవతెలంగాణ-నారాయణఖేడ్

బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా నారాయణఖేడ్‌లోని అన్ని మండల, గ్రామాల్లో 'పల్లె పల్లెకు బీఎస్పీ.. ప్రగతి భవన్‌కు ఆర్ఎస్పీ' అనే నినాదంతో 24న మంజీర నది ఒడ్డున నుంచి పాదయాత్ర ప్రారంభించనున్నట్టు బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జిలు బొర్గి భీమన్న, పండరీ, నియోజకవర్గ అధ్యక్షులు అలిగే జీవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బొర్గి భీమన్న మాట్లాడుతూ.. పవిత్ర పుణ్య క్షేత్రం మంజీర నది నుంచి ఈనెల 24 న మధ్యాహ్నం 2 గంటలకు బహుజన రాజ్యాధికార పాదయాత్ర ప్రారంభిస్తామన్నారు. మనూర్, నాగిలిగిద్ద, కంగ్టి, సిర్గాపూర్, కల్హేర్, నిజాంపేట్, శంకరంపేట్, నారాయణఖేడ్ మండలాల మీదుగా యాత్ర కొనసాగుతుందన్నారు. అన్ని మండలాలు, గ్రామాల మీదుగా నారాయణఖేడ్ చేరుకుని తహసీల్దార్ గ్రౌండ్‌లో భారీ ఎత్తున బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినా ఖేడ్ ప్రజలు ఇంకా బానిసత్వంలోనే ఉన్నారన్నారు. బీసీ, ఎస్టీ, ఎస్సి, మైనార్టీ, అగ్రవర్ణాల పేదల బతుకులు ఏమాత్రం మారలేదన్నారు. బహుజనుల బతుకులు మారాలంటే బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కాబట్టి ఈ యాత్రను ప్రజలు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. బీఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి ప్రకాష్, మనూర్ అధ్యక్షుడు తుకారం, నిజాంపేట్ అధ్యక్షుడు సాయిలు, ,తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి



నవతెలంగాణ-మెదక్‌రూరల్

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి ప్రజావాణి పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. సోమవారం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదిదారుల నుండి అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, రమేష్‌లతో కలిసి వినతులు స్వీకరించారు. ఈ సందంర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నిర్ణయాధికారాలు తీసుకునే జిల్లా అధికారులే తప్పని సరిగా ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని, అత్యవసరమైతే ముందస్తుగా అనుమతి పొంది తరువాత స్థాయి (నెక్స్ట్ లెవెల్) అధికారిని పంపాలని సూచించారు. ఇప్పటి వరకు వివిధ శాఖలలో పెండింగులో ఉన్న 359 దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిపెట్టి వచ్చే ప్రజావాణి కార్యక్రమం నాటికి పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదీదారుల సమస్యలను పరిశీలించి పరిష్కారమయ్యే వాటిని వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించే వాటికి కారణాలు తెలపాలని, పరిష్కార మార్గాలు చూపాలన్నారు. సదరం క్యాంపులో 40 శాతం పైగా వికలాంగత్వం ఉన్నట్టు ధ్రువపత్రం ఇస్తేనే వికలాంగుల పింఛనుకు అర్హులని, తిరస్కరణకు గురైన పింఛను మంజూరు దరఖాస్తును తిరిగి ఆన్ లైన్ లో దర ఖాస్తు చేసుకొనుటకు పాత ఐడిని రద్దు చేస్తూ కొత్త ఐడి కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని డిఆర్ డిఓకు సూచించారు. రేపటి నుండి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దరఖాస్తులు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయవలసినదిగా ఏ.ఓ యూనుస్‌కు సూచించారు. ఫిర్యాదీదారులతో కిక్కిరి సిన ప్రజావాణిలో కలెక్టర్ నూతన ఒరవడికి శ్రీకారం చుడు తూ ఫిర్యాదీదారుల సమస్యలు సావధానంగా ఆల కించి, ఆప్యాయంగా పలుకరిస్తూ తమ సమస్యలు పరి ష్కారమ వుతాయనే ధీమా కల్పించారు. 60 దరఖాస్తులు రాగా అందులో ప్రధానంగా భూ సమస్యలు, ధరణి, రెండు పడక గ‌ల ఇళ్ళు , ఆసరా పింఛన్లు, ఆర్థిక సహాయం, మూడు చక్రాల సైకిళ్ళు, తదితర వాటికి సంబంధినవి ఉన్నాయి. ఈ సమా వేశంలో జిల్లా అధికారులు శైలేష్, జయరాజ్, కమలాకర్, శ్రీనివాస్ రావు, శ్రీనివాస్, కేశూరం, ఆశా కుమారి, ఇందిర పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-రామాయంపేట



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని రామాయంపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని కాట్రియాల, పర్వతాపూర్ గ్రామాలకు చెందిన సుమారు 50 మంది దళితులు సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యురాలు బాలమణి ఆధ్వర్యంలో తహశీల్దార్ మన్నన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ.. సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న వాళ్లకు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామంటే నమ్మి బీఆరెస్‌కు ఓట్లేశామన్నారు. ఏండ్లు గడుస్తున్నా ఇప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇల్లు లేని నిరుపేదలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తుంటే, ప్రభుత్వ అధికారులు గుడిసెలు తీసివేయాలని ఆదేశాలు జారీ చేయడం అన్యాయమన్నారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దళితులందరికీ దళిత బంధు అందజేయాలని ఆమె డిమాండ్ చేశారు. భూమిలేని నిరుపేదలకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్యామల, ప్రకాష్, శేఖర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ నాగరాజుకు కన్నీటి వీడ్కోలు

- స్వగ్రామం జక్కన్నపేటలో అంత్యక్రియలు

నవతెలంగాణ-హవేలీఘనపూర్



రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ బోయిని నాగరాజు అంత్యక్రియలు స్వగ్రామం జక్కన్నపేటలో సోమవారం నిర్వహించారు. యూసఫ్ గూడ తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ ఇన్స్పెక్టర్ టి.వి.ధర్మారావ్, మెదక్ టౌన్ ఇన్‌స్పెక్టర్ మధు, ఎస్ఐలు ప్రశాంత్, శేఖర్, ప్రమోద్ తోటి బెటాలియన్ సిబ్బంది నాగరాజు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తోటి మిత్రుడిని కోల్పోయామని కన్నీటి పర్యంతమాయ్యారు. ఆదివారం సాయంత్రం కొల్చారం రైస్ మిల్ ఎదుట మోటార్ సైకిల్ ను కారు ఢీ కొట్టగా తెలంగాణ స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్ నాగరాజు(38)మృతి చెందిన విషయం తెలిసిందే. స్వగ్రామం హవేలి ఘనపూర్ మండలం జక్కన్నపేట గ్రామంలో విషాదం నెలకొంది.కుటుంబ సభ్యులు,బంధువులు, గ్రామస్తులు, పోలీసు సిబ్బంది అశ్రునాయనాల మధ్య అంత్య క్రియలు నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, సర్పంచ్ సిద్దమ్మ ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల నాయకులు మామిళ్ల సాయిలు, మాజీ సర్పంచ్ చామంతుల సత్యనారాయణ, స్నేహ, సాయిరాం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-వెల్దుర్తి



పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని.. స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని.. ఇంటి స్థలము లేని వారికి ఒక వంద 25 గజాల జాగా స్థలాన్ని ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డి.నరేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మాసాయిపేట వెల్దుర్తి తాసిల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌లు మాలతి, సురేష్‌కుమార్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. జిల్లాలో 6000 మంజూరు చేసి కేవలం 20 శాతం ఇండ్లు పంపిణీ చేయడం ఏంటి అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు ఇల్లు మంజూరు చేయాలని ఇంటి స్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోచయ్య రేణుక రమేష్ ప్రవీణ్ నాగమణి తత్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల వద్దకు చేర్చుతాం

నవతెలంగాణ-జహీరాబాద్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల వద్ద చేర్చేందుకే 'హాత్ సే హాత్ జోడో' యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ గిరిధర్ రెడ్డి తెలిపారు. సోమవారం జహీరాబాద్ మండలంలో ఈ యాత్రను ప్రారంభించి ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పేదలకు భూములు, ఇందిరమ్మ ఇండ్లు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ లాంటి సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ తో ఎంతో మంది ప్రజలకు మీరుగైన ఉచిత వైద్యం అందిందన్నారు. 108 అంబులెన్స్ సౌకర్యం, ఉచిత కరెంట్, ఉపాధి హామీ పనులు, రైతులకు సబ్సిడీలో పనిముట్లు అందజేత లాంటివి చేపట్టిందన్నారు. కానీ నేడు విపరీతమైన ధరలు పెంచుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నడ్డీ విరుస్తున్నాయన్నారు. రాజకీయ లబ్ది కోసం కులమతాలు, ప్రాంతాల పేరుతో ప్రజలను విడదీస్తున్నాయన్నారు. అందుకే ప్రజలను ఏకం చెసెందుకే భారత్ జోడో యాత్ర, హాత్ సే హాత్ జోడో యాత్రలు అన్నారు. పార్టీ మండలాధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు నాగి శెట్టి రాథోడ్,వైస్ ఎంపీపీ రాములు, మండల ఉపాధ్యక్షులు ఇమం పటేల్ మల్లారెడ్డి, చిరక్ పల్లి సర్పంచ్ నర్సింహారెడ్డి, సత్వర్ సొసైటీ చైర్మెన్ చంద్ర శేఖర్‌రెడ్డి, శుభస్‌రెడ్డి, మల్లికార్జున్, అక్బర్ హుస్సేన్ పాల్గొన్నారు.

భాషా పండితుల పదోన్నతులపై అసెంబ్లీలో చర్చ జరగాలి



నవతెలంగాణ-ఝరాసంగం

భాషా పండితులకు పదోన్నతులపై అసెంబ్లీలో చర్చ జరిపి.. కోర్టు కేసులు ఎత్తేసి పదోన్నతులు కల్పించాలని మండలంలోని ఎల్గోయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత రెండు దశాబ్దాల నుండి భాషా పండితులు, పీఈటీలు అన్యాయానికి గురవుతున్నారన్నారు. దశాబ్దాలుగా భాషా పండితులతో గత ప్రభుత్వాలు స్కూల్ అసిస్టెంట్ పనులు చేయించుకుంటున్నాయన్నారు. స్వయాన సీఎం కేసీఆర్ ప్రపంచ తెలుగు మహాసభల్లో పండితుల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హామీ అమలుకై భాషా పండితులను అప్గ్రేడ్ చేస్తూ అనేక జీవోలు ఇచ్చారని.. కానీ ఆ జీవోలపై కోర్టు కేసు నెపం చూపిస్తూ అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమస్త ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తున్నారు.. కానీ పండిత ులకు మాత్రం కోర్టు కేసు అంటూ తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సీఎం హామీ నెరవేరాలంటే, హైకోర్టు తుది తీర్పుకు లోబడి 110 జీవో ఆధారంగా పండిత పీఈటీలకు తక్షణమే ప్రమోషన్లు ఇవ్వవచ్చునన్నారు. నేడో, రేపో రాబో తున్న షెడ్యూల్లో పండితులకు కూడా పదోన్నతులు ఇవ్వా లన్నారు. ఈనెల 6 నుంచి 10 వరకు ఈ నిరసనలు కొనసాగుతాయన్నారు. నిరసన తెలిపిన వారిలో జీవన్ కుమార్, ప్రసన్న అనిత తులసి భాయ్, ధరంసింగ్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
మంగళవారం 7 ఫిబ్రవరి 2023



నిజాయితీ చాటుకున్న జర్నలిస్ట్ గుడాల శేఖర్ గుప్త



నవతెలంగాణ- గజ్వేల్

నిజాయితీ చాటుకున్న జర్నలిస్ట్ గుడాల శేఖర్ గుప్త అభినందనీయుడని లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు సయ్యద్ మతీన్ అన్నారు. సోమవారం గజ్వేల్ మక్త గ్రామానికి చెందిన కాసాల స్వామి గౌడ్ స్మార్ట్ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఆ ఫోన్ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు సయ్యద్ మతీన్ చేతుల మీదుగా ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి అందజేశామన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ మతీన్ మాట్లాడుతూ స్వామి గౌడ్ ఫోన్ మా లయన్స్ క్లబ్ సభ్యులు జర్నలిస్ట్ గుడాల శేఖర్ గుప్తకు లభించగా అది స్వామి గౌడ్ కు అందజేశామన్నారు. నిజాయితీ చాటుకున్న శేఖర్ గుప్త కు అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్ర గౌడ్, రవి గౌడ్, అజ్గర్,రమేష్,ప్రభాకర్, పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ కొండపాక

ఇంట్లో తయారు చేసిన ఆహార పదార్థాలతో పాటు పౌష్టికాహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, పి హెచ్ ఎస్ సి వైద్యురాలు డాక్టర్ స్నేహ అన్నారు. కుకునూరు పల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇంట్లో తయారు చేసిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంట్లో తయారుచేసిన ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకోవాలని దాంతో పిల్లలు శారీరకంగా , మానసికంగా దృఢంగా, బలంగా ఉంటారన్నారు. జంక్ ఫుడ్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు . విద్యార్థులు తయారు చేసుకుని వచ్చిన ఆహార పదార్థాలను రుచి చూశారు. ఆరోగ్య కార్యకర్తలు పరిశుభ్రత పై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయు పద్మ, రామచంద్రం, శంకర్, శ్రీనివాస్,ఎస్ఎంసి చైర్మన్, సీ ఆర్ పి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కూడవెల్లికి గంగ హారతి



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పరిధిలోని అక్బర్ పేట-భూంపల్లి మండలం రామేశ్వరంపల్లిలో వెలసిన ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీ పార్వతీ రామలింగేశ్వరాలయంలో సోమవారం విశేష అభిషేకాలు నిర్వహించామని ఆలయ చైర్మన్ పూజారి చంద్రం, అర్చకులు సాంకేత్ శర్మ తెలిపారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నుండి కూడవెల్లి వాగులోకి గోదావరి నీళ్లను విడుదల చేసిన సందర్భంగా కూడవెల్లి (మాండవ్య) నదికి ప్రత్యేక పూజలు నిర్వహించి గంగ హారతి ఇచ్చామన్నారు. అనంతరం రామలింగేశ్వరుడికి లక్ష బిల్వాలతో అర్చన చేశామన్నారు. ఆలయ కమిటీ స భ్యులు ముక్క శ్రీనివాస్,పాతూరి తిరుపతి, పాల్గొన్నారు.

నిజాంపేటలో అంబేద్కర్ భవనం నిర్మించాలి



నవతెలంగాణ - నిజాంపేట

'తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల ఆత్మగౌరవ భవనాలంటూ హైదరాబాదులో శంకుస్థాపనలు చేయడం శుభ పరిణామం. వీటితోపాటు దళితులకు కూడా అంబేద్కర్ భవనాలు నిర్మించాలి' అని మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కల్లూరు సంజీవ్ అన్నారు. సోమవారం నిజాంపేట మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో అంబేద్కర్ భవనాలను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. నేటికీ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలు, అంబేద్కర్ భవనాలు లేకపోవడం బాధాకరమన్నారు. నిజాంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం లేకపోవడంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. ఇప్పటికైనా మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి వెంటనే స్పందించి నిజాంపేట మండల కేంద్రంలో మాల కులస్తులకు అంబేద్కర్ భవనం నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.



శివ స్వాములపై అక్రమంగా కేసులు పెట్టిన వారిని శిక్షించాలి



నవతెలంగాణ - సిద్దిపేట

తాండూరు, యాలాలలో శివస్వాములపై అక్రమంగా కేసులు బనాయించి వారిని చట్ట ప్రకారం శిక్షించాలని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్, అఖిల భారత శివ దీక్ష పీఠం అధ్యక్షులు ముర్రం శెట్టి రాములు పోలీసులను కోరారు. సోమవారం పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐకి ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ స్వాములపై మొదట ఎఫ్ ఐ ఆర్ లో కేవలం రెండు సెక్షన్ లలో కేసులు పెట్టి, మళ్ళీ దాన్ని మార్చి అక్రమంగా మాలలో ఉన్న స్వాములను జైల్‌కు తరలించారన్నారు. దీనివేనక రాజకీయ కోణమా, పోలీసుల అతి ఉత్సహమా తెలియదు కాని, స్వాములు జైల్‌కి వెళ్లడం చాలా బాధాకరమన్నారు. కేసులు పెట్టిన వారిపై చట్టపరకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శివ దీక్ష పీఠం ప్రధాన కార్యదర్శి గట్టు రవీందర్ , శివ స్వాములు కొమురవెల్లి రాజేశం, కట్టుకూరి శంకర్ , కొత్తూరు వెంకటేశం, కోడూరి రాజేష్, జెసిబి రాజు, కరుణాకర్ ,చిరంజీవి, భూపతి, మల్లేశం, శంకర్, భాస్కర్, కన్నయ్య, రాజిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదివి జిల్లాకు పేరు తేవాలి



నవతెలంగాణ - సిద్దిపేట

విద్యార్థులు బాగా చదివి వచ్చే వార్షిక పరీక్షలు బాగా రాసి, మంచి ఫలితాలను తీసుకొచ్చి జిల్లాకు పేరు తేవాలని డీఐఈఓ సూర్యప్రకాష్ అన్నారు. సోమవారం ఇంటర్ విద్యార్థులకు జరుగుతున్న ప్రీ ఫైనల్ పరీక్షలను ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలను ఈసారి సాధిస్తామన్నారు. విద్యార్థులకు ప్రణాళిక బద్ధంగా బోధన జరిగిందన్నారు.

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



నవతెలంగాణ-నంగునూరు

రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా సోమవారం నంగునూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమీనా ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బాల్య దశ నుంచి విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 200 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనీష్ కుమార్, ఉపాధ్యాయులు శనిగరం కనకయ్య ఎం.డి. తహసిన్ సుల్తానా, కోల శ్రీనివాస్, రామకృష్ణ, పత్రి మల్లేశం, జి. వెంకటేశం,పరమేశ్వర్లు, ఫార్మసిస్టులు శారద, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి వైపు రెండో వార్డు అడుగులు

- జనంతో మమేకమై పనులు చేయిస్తున్న కౌన్సిలర్





నవతెలంగాణ-గజ్వేల్

జనంతో మమేకమై వార్డు ప్రగతిలో వారిని భాగస్వామ్యం చేస్తూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్ పరిధిలోని రెండో వార్డు కౌన్సిలర్ బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి నిత్యం వార్డులో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ తక్షణ పరిష్కారానికి కృషి చేస్తున్నారు. మున్సిపల్ కౌన్సిల్ గా ఎన్నికై మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా గత మూడు సంవత్సరాలుగా చేసిన అభివృద్ధిని నవ తెలంగాణతో వివరించారు. వార్డులో సుమారు 15 కోట్ల వరకు అభివృద్ధి ఇప్పటివరకు జరగా మరికొన్ని ప్రతిపాదనలు సిద్ధం చేసి గజ్వేల్ నియోజకవర్గం స్పెషల్ అధికారి ముత్యం రెడ్డికి అందించారు. ఈ పనులు కూడా త్వరలోనే మంజూరై టెండర్ల దశకు చేరుకోనున్నాయి. వార్డుల ప్రజలతో చర్చించిన తర్వాత అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి లా కృషితో వార్డు అభివృద్ధి వైపు పయనిస్తుందని చెప్పాలి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ విలీనమైన క్యాసారం గ్రామం అభివృద్ధికి చిరునామగా 10 కోట్ల 75 లక్షల నిధులతో కిలోమీటర్ నర రోడ్డు పనులు చివరి దశకు వచ్చాయి. స్థానిక మాంకాలమ్మ టెంపుల్ నుండి క్యాసారం మీదుగా దాచారం రోడ్డు వరకు ఈ పనులు కొనసాగుతున్నాయి. మరో కోటి రూపాయలతో సీసీ రోడ్లు ,మురికికారులకు నిధులు మంజూరు కాక ఇటీవల పనులు ప్రారంభమై ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ నిధులతో వార్డు సుందరీ కారణంగా మారే అవకాశం ఉంది. అంతేకాకుండా గజ్వేల్ నుండి రాజిరెడ్డిపల్లికి వెళ్లే చెరువు కట్ట పై పనులు 60 లక్షలతో సిసి రోడ్లు పనులు కొనసాగుతున్నాయి. మరో 36 లక్షలతో బీటీ రోడ్డు పనులు పూర్తి కావస్తున్నాయి. 13 లక్షలతో మురికి కాలువ పనులు నిర్మాణం పూర్తయింది. వార్డులో ఇరవై ఒక్క లక్ష నిధులతో వార్డు గదిని నిర్మిస్తున్నారు. 50 లక్షలతో స్మశాన వాటిక నిర్మాణంతోపాటు రోడ్డు నిర్మాణం పూర్తవుతుంది.అదేవిధంగా అంగన్వాడి భవన గది, ఎస్సీ కమ్యూనిటీ హాల్ 17 లక్షలతో నిర్మాణం కోసం టెండర్ దశలో ఉన్నాయి. రెండో వార్డులో అర్బన్ పార్క్ ఏర్పాటుకు ఏడున్నర లక్షలు నిధులు మంజూరు చేశారు. పనులు త్వరలోనే పనులు జరుగుతున్నాయి. క్యాసారం నుండి ప్రజ్ఞాపూర్ రాజు రహదారి వెళ్లే దారిలో కల్వర్ట్ నిర్మానికి నాలుగు లక్షలు నిధులు మంజూరు గాక పనులు పూర్తి చేశారు. వార్డులో 32 విద్యుత్తు స్తంభాలను, ఒక ట్రాన్సారం ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఎస్సీ కమ్యూనిటీ హాల్, మహిళా భవనం, క్యాసారం గ్రామంలో అంగన్వాడి భవనం చేయాల్సి ఉండగా దీన్ని వాటర్ ట్యాంకు కూల్చివేసిన స్థలంలో నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో విలీనమైన రాజిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా భవనం, లింకు రోడ్లు కావాల్సింది. వీటిని ప్రతిపాదించారు. అంతేకాకుండా క్యాసారం సమీపంలో అండర్ రోడ్డు కాకుండా రింగును ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకుపోగా ప్రజల కోరిక మేరిక పనులు సాగిస్తామన్నారు. మరో మినీ ఫంక్షన్ హాల్ అవసరం ఉందని ఈ విషయాన్ని మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకుపోయారు. వెంటనే మంజూరు చేద్దామని భరోసా ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇటీవల డబుల్ బెడ్ రూమ్ జాబితా విడుదల చేయగా రెండో వార్డులో 77 మందికి నిరుపేదలకు ఇల్లు దక్కాయి. మరికొంతమందికి అవసరం ఉందని దరఖాస్తు చేసుకున్నట్లు కూడా సమాచారం. స్థలం ఉంటే మూడు లక్షలు పథకంలో వార్డులో మరి కొంతమందికి ఇల్లు కట్టుకునే అవకాశం ఉంటుంది.

సీఎం కృషి మరువలేనిది

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో అభివృద్ధి పనులకు సీఎం కృషి తో నిధులు కేటాయించడంతో అభివృద్ధి జరుగుతుంది. అభివృద్ధికి ప్రజలు ఎంతో సహకరిస్తున్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నాం. గత మూడు సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నాం. వార్డు అభివృద్ధి కోసం మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేశారు. అదేవిధంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



- బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ దేశానికి ఆదర్శం



నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలను కలుపుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ప్రకటించిన బడ్జెట్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఎఫ్డిసి చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మంత్రి హరీష్ రావు ప్రకటించిన బడ్జెట్ అన్ని ప్రాంతాల వారిని బలోపేతం చేసే విధంగా ఉందన్నారు. 2023 -24 ఆర్థిక సంవత్సరానికి 2023-24 ఆర్థిక సంవత్సరానికి మొత్తం వ్యయం రూ.2,90,396 కోట్లు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ. 2,11,685 కోట్లు, మూలధన వ్యయం రూ. 37,525 కోట్లుగా ప్రతిపాదిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు బడ్జెట్లో ప్రవేశ పెట్టారన్నారు. పేదరిక నిర్మూలన ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం అన్నారు. గ్రామీణ ప్రాంతాలను ఆర్థికంగా బలపేతం అయ్యేవిధంగా బడ్జెట్ ఉందన్నారు. విద్యా ,వైద్యం ఇరిగేషన్ తో పాటు అన్ని సంక్షేమ రంగాలకు ఈ బడ్జెట్ లో పెద్దపీట వేశారన్నారు. భారత దేశంలో జరిగిన రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం అన్నారు. దేశ జిడిపిలో తెలంగాణ రాష్ట్రం యొక్క భాగస్వామ్యం 4.9 శాతం కావడం గర్వకారణం అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ భారతదేశానికి ఆదర్శమన్నారు.



నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా రూ.2 లక్షల తొంబై వేల కోట్ల బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి హరీష్‌రావు ప్రవేశపెట్టారని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మార్కెట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని, సమ్మిళిత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రుణ మాఫీకి పూర్తి నిధులు ఇచ్చారన్నారు. పల్లెప్రగతి, పట్టణ ప్రగతి, గ్రామాలు, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్‌లో పెద్దపీట వేశారన్నారు.



నవతెలంగాణ -గజ్వేల్

ఎస్సీ ప్రత్యేక ప్రగతి నిధికి కేటాయింపులే తప్పా ఖర్చు చేయ కుండా దళితుల అభివృద్ధిని కాగితాలకు, అంకెలకే పరిమితం చేశారని దళిత బహుజన ఫ్రంట్(డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. సోమవారం తెలంగాణ బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ ఎస్సీల ప్రత్యేక ప్రగతి నిధి కింద రూ.36,750 కోట్ల ను కేటాయించినప్పటికీ గత ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ ప్రత్యేక ప్రగతి నిధి కింద రూ.32,910 వేల కోట్లు కేటాయించగా కేవలం రూ.7,229 వేల కోట్లను మాత్రమే ఖర్చు చేశారన్నారు. దళితులు వివక్షకు గురవుతున్నారని తెలిపారు. బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పిన ఆర్థిక మంత్రి ప్రభుత్వం నిధులు ఖర్చు చేయడంలో చూపుతన్న నిర్లక్ష్యం వివక్ష కాదా అని ప్రశ్నించారు.



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2023-24 వ సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన విధానంలో ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆచరణలో భాగంగా రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరేలాగా ఉందని నంగునూరు మండల బీఆర్ఎస్వీ కో ఆర్డినేటర్ తప్పేట పర్శరాములు, బీఆర్ఎస్వీ మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ అన్నారు. సోమవారం నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ నాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ కోసం బడ్జెట్ కేటాయింపులు అడిగి అవమాన పడిన చోటనే మంత్రి హరీష్ రావు అంచెలంచెలుగా రాష్ట్రాన్నీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నాడన్నారు. నేడు 2,90,396 కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టడం రాష్ట్రంలోని అన్ని సంక్షేమ కార్యక్రమాలకు, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా ఈ బడ్జెట్ ఉందని దీనిలో భాగంగా విద్యారంగానికి 19,093 కోట్ల రూపాయల ప్రవేశపెట్టడం విద్యార్థి లోకానికి పెద్దపీట వేయడం ఎంతో ఆనందదాయకంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి, బడే నరేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

రైతుల చావులకు కారణమైన పార్టీని ఇంటికే పరిమితం చేయాలి



నవతెలంగాణ-వర్గల్

రైతుల చావులకు కారణమైన పార్టీని ఇంటికే పరిమితం చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పి.నందన్‌గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో బీజేపీ వర్గల్ మండల అధ్యక్షుడు శ్రీరాం శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను ఆమోదించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ బుర్ర మహేష్ , అసెంబ్లీ కో కన్వీనర్ ఎల్కంటి సురేష్ ,బీజేపీ సీనియర్ నాయకులు ,పాండు గౌడ్ సిద్దిపేట జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు ధర యాదగిరి, జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యుడు మఠం మహిపాల్ యాదవ్, యువమోర్చా మండల అధ్యక్షులు రవీందర్ గౌడ్ , కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కాగిత రాజు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఉప్పరి శేకర్, మండల ప్రధాన కార్యదర్శి పంపర్ రమేష్ సీనియర్ నాయకులు బూతు వివిధ అధ్యక్షులు మోర్చాల ప్రధాన కార్యదర్శి కిచ్చుగారి పాండు, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్రవల్లి మధు గౌడ్ , రంగు ప్రదీప్ గౌడ్ పాల్గొన్నారు.

సీసీరోడ్ల నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం రాంపల్లి గ్రామంలో సోమవారం సీసీరోడ్ల నిర్మాణానికి ఎంపీపీ ర్యాగల్ల సుగుణ దుర్గయ్య భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుగుణ మాట్లాడుతూ ఎస్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన పది లక్షల రూపాయలతో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని అన్నారు. అర్హత గల మదిర గ్రామాలన్నింటినీ సీ.ఎం కేసీఆర్ గ్రామపంచాయతీలుగా గుర్తించి పరిపాలనను ప్రజలకు మరింత దగ్గర చేశారని అన్నారు. సీఎం కేసీఆర్ పాలన దక్షతతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నిలిచిందని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోల సద్గుణ రవీందర్, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ ర్యాగళ్ళ దుర్గయ్య, సర్పంచ్ చిట్కుల లతా సురేందర్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజిరెడ్డి, పి.ఆర్.ఏ. ఈ తిరుపతిరెడ్డి పాల్గొన్నా రు.

ప్రజావాణి దరఖాస్తులకు న్యాయం చేయాలి



నవతెలంగాణ కొండపాక

ప్రజావాణి దరఖాస్తులకు న్యాయం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలను విన్నవించుకోవడానికి వచ్చిన అర్జిదారుల నుండి జిల్లా అదనపు పాలనాధికారి శ్రీనివాస్ రెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి ఎంతో నమ్మకంతో తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి వస్తున్నారని అంతే నమ్మకంగా అర్జిదారులకు న్యాయం చేసే విదంగా పని చెయ్యాలని జిల్లా అధికారులకు సూచించారు. భూ సంబంధిత, రెండు పడకగదుల ఇండ్లు, ఆసరా పింఛన్లు ఇతర మొత్తం కలిపి 63 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో 5 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు, పేదలకు ఇవ్వాలని బీజేపీ నాయకులు మనోహర్ యాదవ్, బండారు మహేష్ డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో డబల్ బెడ్ రూమ్ కేటాయింపుల్లో బిఆర్ఎస్ నాయకుల చేతివాటం లేకుండా అసలైన లబ్దిదారులకు పేదలకు ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2014 లో ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజు గజ్వేల్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పట్టణానికి 5 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తాను అన్న ముఖ్యమంత్రి కేసీఆర్ హామీని నిలబెట్టుకోవాలన్నారు. అలాగే గజ్వేల్ లో పెండింగ్ లో ఉన్న ఇందిరా పార్క్ నుండి కోట మైసమ్మ రోడ్డు, కాటన్ మార్కెట్, నిధుల కొరతతో ఆగిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ద్వారక తయారైన వార్డులో ఉన్న గల్లీ రోడ్లను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అన్నారు. కార్యక్రమంలో బిజెపి గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, బిజెపి పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు పెండ్యాల శ్రీనివాస్, పంజాల వెంకట్, బిజెపి పట్టణ, మండల ఉపాధ్యక్షులు మైసా విజయ్, రమాకాంత్ ఎస్సి మోర్చా మండల అధ్యక్షుడు మన శేఖర్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు మార్కంటి ఏగొండ, బీజేవైఎం పట్టణాధ్యక్షుడు ఆర్కే యాదవ్, నాయకులు ఆనంద్, అనిల్, రోహిత్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలి



నవతెలంగాణ-తొగుట

ప్రతి ఒక్కరికీ కంటి చూపు ఎంతో ప్రధానమని ఎంపీడీవో శ్రీధర్, వైద్య అధికారి డాక్టర్ రాధాకిషన్ అన్నారు. సోమవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు 2 కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పాత్కుల లీలదేవి తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ 18 సంవత్సరాలు, ఆపై వయసు కల వారం దరు కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు.కంటి సమ స్యలు ఉన్నవారు తప్పనిసరి పరీక్షలు చేసుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాత్కుల లీలదేవి,హెల్త్ సూపర్వైజర్ స్వామి, ఎంపీఎం మగ్దుం అలీ,పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, ఏఎన్ఎం లక్ష్మీ,హెల్త్ అసిస్టెంట్ రాములు,అంగన్వాడీ టీచర్లు వీణా,జ్యోతి,స్వప్న, ఆశా కార్యకర్తలు వినోద,భాగ్యలక్ష్మి, యాదమ్మ, శారద, సునంద, వీఓ లీడర్లు పాల్గొన్నారు.

చాట్లపల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం చాట్లపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కిల్లి బాలకిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం చాట్లపల్లి గ్రామంలో అంబేద్కర్ భవనానికి స్థలం ఇచ్చారన్నారు. ఇప్పుడు గ్రామంలోని కొందరు రాజకీయ నాయకులు స్థలం దక్కకుండా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకునే విధంగా ప్రయత్నాలు చేస్తే తాము అడ్డుకుంటే అంబేద్కర్ భవనానికి ఇచ్చారన్నారు. ఈ స్థలం తమకే కేటాయించాలని ఉద్యమిస్తున్నామన్నారు. ఇదే స్థలంలో బస్టాండ్ నిర్మించాలని మరలా అంటున్నారన్నారు. గతంలో బస్టాండ్ ఉండగా అదే భవనాన్ని వాటర్ ప్లాంట్ పెట్టడం జరిగింది, అలాగే పశువుల దావకాలను ముదిరాజుల సంఘానికి ఇవ్వడం జరిగింది అని అలాగే ఇప్పుడు ఈ స్థలాన్ని మా నుంచి లాక్కునేలాగా ప్రయత్నాలు జరుగుతున్నాయి తెలిపారు. అందుకే మాకు ఉన్న స్థలంలో మేము విగ్రహావిష్కరణ చేసుకోవడం జరిగింది తెలిపారు. ఈ ఇదే ప్లేస్ లో అంబేద్కర్ భవనాన్ని నిర్మించుకుంటాం దాదాపు కేసీఆర్ వచ్చిన తర్వాత దళితుల భూములే లాక్కుంటున్నారు అని వాపోయారు. స్మశాన వాటిక లకు, డంపింగ్ యార్డ్ లకు, పల్లె ప్రకృతి వనాలకు ఫంక్షన్ హాల్ ల పేరుతో మా భూములను లాక్కున్నారు అన్నారు. ఇదే ఇప్పుడు కూడా మాకు ఇవ్వబడిన కొద్దిపాటి స్థలాన్ని లాక్కునే ప్రయత్నం ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. ఇప్పటికైనా మాకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేయడానికి వెనుకాడేది లేదన్నారు. ఇప్పటికైనా దళితుల భూములను లాక్కునే ప్రయత్నం విరమించుకోవలి తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ జిల్లా అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, మరియు చాట్లపల్లి గ్రామ దళిత నాయకులు రాజయ్య , సరికి నరసయ్య, కుమార్, గంట యాదగిరి , శ్రీనివాస రాములు వార్డ్ మెంబర్, పవన్ కళ్యాణ్ , పవన్ కళ్యాణ్ ,తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ పండ్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-తొగుట

సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరమని పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుడికందుల గ్రామానికి చెందిన పులి బాలవ్వ కు రూ.22,500 చెక్కును సర్పంచ్ గంగని గళ్ళ మల్లయ్య తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తుందన్నారు.ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకు సీఎం రిలీఫ్ పండ్ ద్వారా ఆర్థిక సహకారం అందిం చడం గొప్ప విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో చింత బైరారెడ్డి,పులి రాజు,చింతల మహేష్,కొలు వుల ప్రశాంత్, కొలుపు ల బైరయ్య,పులి పర్శరా ములు,నవీన్ రెడ్డి,అశోక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవానికి విరాళాలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ఘనపూర్ గ్రామ దుర్గామాత కల్యాణ మహోత్సవ వేడుకలకు విరాళాలు అందజేశారని గ్రామ సర్పంచ్ బత్తుల రజిత తిరుపతి తెలిపారు.రాగుల మల్లేశం కురుమ విగ్రహం దాత రూ.1,00,016,ఎడ్ల సోమిరెడ్డి రూ. 50,016,కొమ్మరాజుల రాజయ్య రూ.50,016,మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి రూ. 21,016 తదితరులు అందజేశారన్నారు.


షర్మిల పాదయాత్రలో పాల్గొన్న మండల కన్వీనర్



నవతెలంగాణ-నంగునూరు

వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్నట్లు వైయస్సార్ టీపీ మండల కన్వీనర్ ఎం.డి. ఇమ్రాన్ తెలిపారు. వరంగల్ జిల్లా మణికొండ టౌన్ లో కలిశానని పేర్కొన్నారు. పాదయాత్రకు అపూర్వ స్పందన లభిస్తోందనీ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని వారి సమస్యలు చెప్పుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలకు భరోసా కల్పిస్తూ ముందుకు వెళ్తున్న షర్మిల సంఘీభావం ప్రకటించానన్నారు.సిద్దిపేట నియోజకవర్గంలో సైతం బస్సు యాత్ర వస్తున్నట్టు చెప్పిన షర్మిలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన తో పాటు బడుగు సదానందం పాల్గొన్నారు.

కబ్జా భూములను స్వాధీనం చేసుకొని పేదలకు ఇవ్వాలి



- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పోతారం గ్రామస్తులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని ఉమ్మాపూర్ గ్రామ శివారులోని గల 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని, ఆ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని నిరు పేదలకు ఇవ్వాలని పోతారం గ్రామస్తులు సోమవారం సిద్దిపేట ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. భూములు ఉన్నవారే ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అధికారులను మంచిగా చేసుకొని తమ పేరా చేసుకుంటున్నారన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ భూమిని ఇవ్వాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ చెంచల ఎల్లయ్య, రామంచ సరోజన, ఎదులాపురం రామా దేవి, మట్టల రాకేష్, కందుకూరి రమేష్, మట్టల రంజిత్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

వేతనాల పెంపుపై మధ్యాహ్న భోజన కార్మికుల హర్షం

- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-బెజ్జంకి

వేతనాల పెంపుపై మండలంలోని ఆయా గ్రామాల మధ్యాహ్న భోజన కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి నుండి రూ.మూడు వేలు వేతనాలు పెంచడం అనంథనీయమని బీఆర్ఎస్ కేవీ జిల్లాధ్యక్షురాలు పొన్నాల భారతవ్వ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.మండలాధ్యక్షురాలు బోనాల లక్ష్మీ, మండల ఉపాధ్యక్షురాలు బోనగిరి భూలక్ష్మి, కార్యదర్శి గాదె సరవ్వ,సభ్యులు కుర్ర అయిలవ్వ,లక్ష్మీ, కనుకవ్వ,నిర్మల,ఈశ్వరి,అంతవ్వ,పోషవ్వ,గౌరవ్వ పాల్గొన్నారు.



భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందజేత

నవతెలంగాణ-మునిపల్లి

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నిమిత్తం భూములను కోల్పోయిన మునిపల్లి మండలం లింగంపల్లి కంకోల్ గ్రామ రైతులకు నష్టపరిహారం అందజేశారు. కంకోలు గ్రామానికి చెందిన 20 మందికి లింగంపల్లి గ్రామానికి 18 మందికి ఎకరాకు రూ.15 లక్షల చొప్పున అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో నాగేష్ జెడ్పిటిసి సభ్యురాలు మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.



పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెన్నీకాయిట్ ఓయంటేషన్ ప్రోగ్రాం

నవతెలంగాణ-సంగారెడ్డి

పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెన్నీకాయిట్ ఓరియంటేషన్ ప్రోగ్రాంను సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీబీ జిల్లా ఉపాధ్యక్షులు, పీఈటీ, పీడీఎఫ్ టెన్నీకాయిట్ జిల్లా అధ్యక్షుడు పట్నం మాణిక్యం హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియంలో ఆటలపోటీలు నిర్వహించడానికి ఈ సమావేశం నిర్వహించామన్నారు. పీఈటీ, పీడీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. క్రీడల అభివృద్ధికి తనవంతు ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు ఉంటాయన్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్యాంసుందర్, జిల్లా కార్యదర్శి వెంకటేశం, పీఈటీ అసోసియేషన్ శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి రామకృష్ణ, సుభాష్‌గౌడ్, కళావతి, ఇతర పీఈటీ, పీడీలు, వ్యాయమ ఉపాధ్యాయులు, పిఎంకె యువసేన సభ్యులు పాల్గొన్నారు.



చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి వలలో చిక్కుకుని ఊపిరాడక మృతి చెందిన ఘటన కొండాపూర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన మన్నె నర్సింగరావ్ (35) చేపల వేట కోసం ఆదివారం ఇంటి నుండి వెళ్లాడు. కాగా రాత్రి వరకు కూడా ఇంటికి రాకపోవడంతో అతడి కుటుంబ సభ్యులు గ్రామంలో, బంధవుల దగ్గర గాలించారు. ఈ క్రమంలో గ్రామ శివారులోని కాశపోయిన కుంట కట్టపై మృతుడికి సంబంధించిన బట్టలు కనిపించాయి. దాంతో కాశపోయిన కుంటలో గాలించగా మృతుడి శవం లభించినట్టు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. చేపల వేటకు వెళ్లి వలలో చిక్కుకుని ఊపిరాడక మృతి చెందినట్టు మృతుడి భార్య నవనీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మనోహరాబాద్ ఎస్ఐ సందీప్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉండని కార్యదర్శిని బదిలీ చేయాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

రుద్రారం పంచాయతీ కార్యదర్శి రాజకుమార్ విధుల్లో నిర్లక్ష్యం చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండట్లేదని.. వెంటనే అతడిని బదిలీ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్. డిపిఓలకు వినతి పత్రం అందజేశారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామంలోని చెత్త డంప్‌యార్డ్ తోషిబా పరిశ్రమ పక్కన నిర్మించారని.. అయితే చెత్తను మాత్రం 4 నెలల నుండి గ్రామం లోని ఈద్గా వద్ద పంచాయతీ కార్యదర్శి ఆదేశాలతో వేస్తున్నారన్నారు. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారన్నారు. కుప్పలు కుప్పలుగా వున్న చెత్తను కార్యదర్శి పట్టించు కోవడం లేదన్నా రు. గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. గతంలో ఇంద్రకరణ్ గ్రామంలో విధులు నిర్వహించినప్పుడు కూడా



గ్రామసభలు నిర్వహించక పోవడం, అనేక అవినీతి ఆరోపణలను ఈ కార్యదర్శి ఎదుర్కొన్నారన్నారు. అలాంటి కార్యదర్శిని ఎందు కు ఈ మేజర్ గ్రామపంచాయతీకి బదిలీ చేశారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసు కొని పంచాయతీ కార్యదర్శి పై వెంటనే చర్యలు తీసుకొని, ట్రాన్సఫర్ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు మాణిక్యం,పెంటయ్య పాల్గొన్నారు.

ఇంపాక్ట్‌లో రాణించిన ఆచార్య విద్యార్థిని ఆయేషా

నవతెలంగాణ-జహీరాబాద్

ఇంపాక్ట్ వ్యక్తిత్వ వికాస తరగతుల్లో స్థానిక ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థిని ఆయేషా గోల్డ్ మెడల్ రాణించారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని అల్లి పూర్లో గల ఆర్ఎల్ కన్వెన్షన్‌లో ఇంపాక్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస తరగతుల్లో జహీరాబాద్ పట్టణంలోని వివిధ జూనియర్ డిగ్రీ కళాశాలలతో పాటు పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతులు గంప నాగేశ్వరరావు బృందం ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించారు. ఈ తరగతుల్లో అధ్యాపకులకు ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వడంతో ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థిని ఆయేషాను నిర్వాహకులు ఘనంగా సన్మానించి గోల్డ్ మెడల్‌ను బహూకరించారు. ఈ సంద ర్భంగా ఆచార్య డిగ్రీ కళా



శాల ప్రిన్సిపల్ డాక్టర్ హరికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షల్లో నొక్కేందుకు అన్ని విధాలుగా తయారు చేయడం జరిగిందని దీంతో తమ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఏ రంగంలోనైనా రాణించగలుగుతారన్నారు.

కార్మికుల వేతనాల చెల్లింపుల్లో అధికార యంత్రాంగం విఫలం

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించడంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలం అయిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు ఆరోపించారు. పెండింగులో ఉన్న కార్మికుల జీతాలను ఇవ్వాలంటూ సోమవారం మండలంలోని ఇస్నాపూర్, రుద్రారం గ్రామాల్లో గ్రామ పంచాయతీల ముందు ధర్నాలు చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 2 నెలలుగా జీతాలు చెల్లిం చడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. దీంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. కార్మికుల కుటుంబాలు డ్వాక్రా గ్రూపుల్లో ప్రతినెలా కట్టాల్సిన డబ్బులు కట్టలేక చాలా కుటుంబాల్లో గొడవలు సైతం అవుతున్నాయన్నారు. బానూర్, ఇంద్రేశం, పోచారం, లగ్దారం ఇంకా అనేక గ్రామాల్లో జీతాలు ఇవ్వలేదన్నారు. సబ్బులు, నూనెలు ప్రతి నెల ఇవ్వడం లేదని అన



్నారు. ఈఎస్ఐ, పీఫ్ సౌకర్యాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పటాన్‌చెరు ఎంపీడీవో దురుసుగా మాట్లాడడం మానుకావాలన్నారు. ఇస్నాపూర్‌లో పనులు నిలిపి వేసి సమ్మెలో పాల్గొన్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

బీజేపీతోనే బీఆర్ఎస్ పాలనకు చరమ గీతం



నవతెలంగాణ-సంగారెడ్డి

బీఆర్ఎస్ పాలనకు బీజేపీతోనే చరమ గీతం ఖాయమని బీజేపీ జిల్లా అధ్యక్షులు యం.నరేందర్ రెడ్డి అన్నారు. పార్టీ సంగారెడ్డి జిల్లా ఆఫీసులో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు 30న జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించామన్నారు. కార్యవర్గ సమావేశంలో 7,8, 9 తేదీల్లో ప్రతీ మండలంలో శక్తి కేంద్రం ఇన్చార్జిల సమా వేశాలు నిర్వహిం చాలని తెలిపారు. 10 నుండి 25 తేదీల్లో ప్రతీ శక్తి కేంద్రంలో కార్నర్ మీటింగ్స్ నిర్వహించాలన్నారు. తెలంగాణలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలంటే కేవలం బీజేపీకే సాధ్యం అన్నారు. కార్యకర్తలందరూ బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మంతు రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రాములు, అసెంబ్లీ కో కన్వీనర్ సత్యనారాయణ, శక్తికేంద్ర సభల అసెంబ్లీ కో ఆర్డినేటర్ రాష్ట్ర నాయకులు జగన్, సంగారెడ్డి పట్టణాధ్యక్షులు ప్రసాది రవి శంకర్ పాల్గొన్నారు.

జోగిపేటలో శివ స్వాముల పల్లకి సేవ

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో సోవ ఎవారం శివ మాలాధారవేసిన స్వావ ఎలు శంకరుడికి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక రాజరా జేశ్వరి దేవాలయంలో శివ స్వాములు ప్రత్యేక పూజా కార్యక్ర మాలు నిర్వహించి, ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాహనంపై శంకరుడి ప్రతిమను ఉంచి నృత్యాలు చేశారు. ఈ పల్లకి సేవ స్థానిక జోగినాధ ఆలయం వరకు కొనసాగింది.





వ్యవసాయానికి 24 గంటలకు తగ్గకుండా విద్యుత్

నవతెలంగాణ/తూప్రాన్‌రూరల్(మనోహరాబాద్)

వ్యవసాయానికి పూర్తిగా ఇరవై గంటలకు తగ్గకుండా నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్టు తూప్రాన్ విద్యుత్ శాఖ ఏడీఈ రాజమల్లేశం తెలిపారు. నవతెల ంగాణ దిన పత్రికలో 'రాత్రిపూట విద్యుత్‌తో రైతుల ఇబ్బందులు' అని ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. సోమవారం ఉదయం మండలంలోని పోతారం గ్రామంలోని రైతుల పంట పొలాలను విద్యుత్ శాఖ ఏడీఈ రాజమల్లేశం కాళ్ళాకల్ ఏఈ కృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏడీఈ రాజమల్లేశం మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం 10 గంటల నుండి మరుసటి రోజు సాయంత్రం ఆరు గంట వరకు నిరంత రాయంగా వ్యవసాయానికి విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. పోతారం గ్రామంలో వ్యవసాయ పంట పొలాలకు సంమృద్ధిగా నీరుందని విద్యు త్ సమస్య పంట నష్టం జరిగే విదంగా ఎక్కడా లేదన్నారు. సాయంత్రం ఆరు గంటల తరువాత నాలుగు గంటల పాటు త్రీ ఫేజ్ ఉండదని తెలిపారు. సాయంత్రం 10 గంటల నుండి మరుసటి రోజు సాయంత్రం ఆరుగంటల వరకు వచ్చే త్రీఫేజ్ విద్యుత్‌లో ఎప్పుడైనా ఓవర్‌లోడ్ సమస్య లేదా మరమ్మతులు ఉన్న సమయంలో తప్పా వ్యవసాయానికి వ్యవసాయానికి నిరంతరంగా త్రీఫేజ్ విద్యుత్‌ను వ్యవసాయానికి సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. విద్యుత్ సమస్య ఎక్కడా లేదని ఏడీఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బడికోలు మాదవరెడ్డి, నాయకులు స్వామిగౌడ్, స్వామి, విద్యుత్ అధికారులు సహదేవ్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఎంతో మేలు

నవతెలంగాణ/తూప్రాన్‌రూరల్(మనోహరాబాద్)

వైద్యం కోసం తాహత్తుకు మించి ఖర్చులు చేసి ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదని తూప్రాన్ మున్సిప్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం రోజు తూప్రాన్ మున్సిపల్‌కు చెందిన విశాల్‌కు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. పట్టణానికి చెందిన విశాల్ గత సంవత్సరం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్సలు పొందారన్నారు. కాగా సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రాష్ట్ర మంత్రి హరీశ్‌రావ్, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిల సహకారంతో చెక్కు మంజూరైందన్నారు. గతంలో సీఎంఆర్ఎఫ్ పొందాలంటే ఎన్నో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని కాని ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు అండగా ఉంటూ వారికి అందుబాటులో ఉండి దరఖాస్తు చేసుకున్న వెంటనే మంజూరు చేస్తూ ఆదుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ధన్‌రాజ్, బొల్లు వెంకట్, నాయకులు తలారి బాలేష్, రాజుగుప్త, కుమ్మరి జయరాంలు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



మంత్రి హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్ర శాసన సభ సమావేశాల సందర్భంగా సోమవారం బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు వెళ్తున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును రాష్ట్ర ఆరోగ్య శాఖ మౌలిక సదుపాయాల చైర్మన్ ఎర్రోల్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ సారథ్యంలో అన్ని రంగాలలో పురోగమిస్తోందన్నారు. గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మదాసు శ్రీనివాస్ ఉన్నారు.

హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభం



నవతెలంగాణ-మర్కుక్

ఏఐసీసీ పిలుపుల మేరకు సోమవారం నుంచి దేశవ్యాప్తంగా హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తుంకుంటా నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం లోని దర్గా గ్రామంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు, మాజీ టీపీసీసీ అధ్యక్షులు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య హాజరై ప్రారంబించారు. కార్యక్రమాన్ని మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. డీసీసీ ఉపాధ్యక్షులు బాబూరి మల్లేశం గౌడ్, మర్కుక్ మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరి, నర్సింలు, కనకయ్య, గుండా శంకర్ తదితరులున్నారు.

కరాటే విజేతలకు బంగారు పతకాలు



నవతెలంగాణ-బెజ్జంకి

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ మేగా కప్ మూడవ నేషనల్ ఓపెన్ కరాటే పోటీల్లో మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు కమల వేమని, దెవులపల్లి అర్జున్, దేవి శెట్టి సాయి కృష్ణ రావు, లింగాల గణేశ్ బంగారు పతకాలు సాధించినట్టు సోమవారం కరాటే శిక్షణ మాస్టర్ దేవులపల్లి శ్రీనివాస్ తెలిపారు. ప్రతిభ కనబర్చి బంగారు పథకాలు సాధించిన విద్యార్థులకు సిని నటుడు సుమన్ ట్రోఫీ అంధజేశారని తెలిపారు. విద్యార్థులు బంగారు పథకాలు సాధించడంతో మండలు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

డీబీఎఫ్ నాయకుడు కొదాది రవి మృతి తీరనిలోటు



నవ తెలంగాణ-సిద్దిపేట

దళిత బహుజన ఫ్రంట్ మాజీ జిల్లా అధ్యక్షుడు కొదాది రవి మృతి దళిత ఉద్యమానికి తీరని లోటని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పెద్దలింగారెడ్డి పల్లిలో దళిత కుటుంబంలో పుట్టి, దళిత ఉద్యమంతో మమేకమయ్యాడన్నారు. అనారోగ్యంతో గత సంవత్సరాలంగా పోరాడుతు, నేడు మరణించాడని తెలిపారు. దళిత హక్కుల ఉద్యమం లో రవి క్రియాశీల పాత్ర పోషించాడని అన్నారు. ప్రధాని పట్టాల పంపిణీ భూములు చూపాలని డిబిఎఫ్ నిర్వహించిన పాదయాత్ర లో పాల్గొని తన ఆట,పాటలతో ప్రజలను చైతన్యవంతం చేశాడని గుర్తుచేశారు. రవి కుంటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

అమ్మవారి ఘటం కళాకారుడు స్వామికి నంది అవార్డు

నవ తెలంగాణ - సిద్దిపేట



వరంగల్‌లో ఆదివారం జరిగిన తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆర్ట్స్, సైన్స్ ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి ఉత్తమ నంది అవార్డును సిద్దిపేట జిల్లా ఉద్యమ కళాకారుడు, అమ్మవారి ఘటం డాన్సర్ పుల్లూరు స్వామికి నిర్వాహకులు అందజేశారు. స్వామి మాట్లాడుతూ ముఖ్య అతిథులుగా విమలక్క, దరువు అంజన్న, నేర్నాల కిషోర్ చేతుల మీదుగా అవార్డు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

దళితుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-నంగునూరు



దళితుల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. సోమవారం నాడు అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం దళిత బంధుకు అధిక శాతం బడ్జెట్ కేటాయించడం సంతోషకరమన్నారు. దళితబంధు పథకానికి బడ్జెట్‌లో అధికంగా నిధులు కేటాయించడంతో సీఎం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

10న ఆదర్శ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దుద్దెడ ఆదర్శ (ఫ్రెండ్స్) క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కొండపాక మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు క్లబ్ ప్రతినిధులు నూనె కుమార్, బాకీ ప్రభాకర్ తెలిపారు. ఈ నెల 10న పోటీలు జరుగుతాయని 9వ తేదీలోపు ఉమ్మడి మండలంలోని క్రీడాకారులు తమ ఎంట్రీలను అందజేయాలని తెలిపారు. విన్నర్‌కు రూ.21 వేలు, రన్నర్‌కు రూ.11 వేలు అందజేస్తామన్నారు.

రైతులు సంఘటితమైతేనే భవిత

రైతు ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

నవతెలంగాణ-తొగుట

రైతులు సంఘటితమైతేనే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని తొగుట రైతు ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రాంపూర్ మధనానంద శారదా క్షేత్రంలోని ఫంక్షన్ హాల్లో సంస్థ సభ్యులు, రైతులతో కలిసి ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చాలా వర్గాలకు యూనియన్లు గా ఏర్పడి వారి కష్టాలను నష్టాలను అధిగమించి అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. రైతులు యూనియన్‌గా ఏర్పడి ప్రభుత్వ సహకారంతో, బ్యాంకుల సహకారంతో వారికి ఉన్న సమస్యలను తీర్చుకుంటూ అభివృద్ధి వైపు అడుగులు వేయాలంటే ఎఫ్పీసీల ద్వారా మాత్రమే అవుతుందని సూచించారు. భవిష్యత్తు లో నూనెలకు చాలా డిమాండ్ ఉందని,గౌరవ మంత్రి తన్నీరు హరీష్ రావు ముందు చూపుతో ప్రభుత్వ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని సిద్దిపేట జిల్లాకి తీసుకురావడం గొప్ప విషయం అన్నారు.అందు వల్ల భవిష్యత్తులో పామాయిల్



పండ్లను ప్రభుత్వం మద్దతు ధరకు తీసుకుంటుందని పేర్కొన్నారు. సమైక్యాంధ్ర లో రైతులు కరువు కాటకాలతో నన కష్టాలు పడ్డారని, తెలంగాణ వొచ్చిన తర్వాతే మనం కొలుకుంటున్నామని తెలిపారు. ఈరోజు కూడవెల్లి వాగులోకి నీళ్ల రావడం కూడా తెలంగా ణ పుణ్యమేనన్నారు.రసాయన ఎరువులు,పురు గు మందులు,విత్తనాలు,వ్యవసాయ పరికరాలు, ఎఫ్పిసి లో సభ్యులుగా ఉన్న వారికి తక్కువ ధరకే వస్తాయని,చాలా రకాల సబ్సిడీలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకు చేసుకోవాలన్నారు. వెంకట్రావుపేట,లింగాపూర్,ఎల్ బంజేరుపల్లి, చందాపూర్ గ్రామాల నుండి ఈకార్యక్రమం మొదలు కొని మండల స్థాయిలో ముందుకు సాగుతున్నామన్నరు.మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింహులు లు మాట్లా డుతూ రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ గారు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏక లవ్య ఫౌండేషన్ ట్రస్టీ,నాగపూరి రైతుసేవా చైర్మన్ జక్కుల తిరుపతి, జిల్లా కో ఆర్డి నేటర్ సంతోష్ నాయక్, ఎస్బీఐ తొగుట శాఖ మేనేజర్ పణి కుమార్, మండల వ్యవసాయాధికారి మోహన్, కొమురవెల్లి ఎఫ్పిసి చైర్మన్ రాజ్య లక్ష్మి, సర్పంచులు పత్కుల లీలాదేవి, బొడ్డు నర్సింలు, సీనియర్ నాయకులు అప్పనపల్లి ఆంజనేయులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ నర్సెట్టి మల్లేశం, సుతారి రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదుగాళ్ళ పర్శరాములు, రైతు బంధు అధ్యక్షులు బండారు స్వామి గౌడ్, లచ్చయ్య, ఏడిఐ లు నవీన్ కుమార్, శ్రీనివాస్, రాజేష్, దేవేందర్ పాల్గొన్నారు.

దేశ అభివృద్ధిలో మూల స్తంభాలు ఎల్ఐసీ, ఎస్‌బీఐ

మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య

నవ తెలంగాణ - సిద్దిపేట

దేశ అభివృద్ధిలో మూల స్తంభాలైన ఎల్ఐసీ, ఎస్‌బీఐలను నష్టపరచడానికి ఆదానీ కంపెనీలలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం షేర్లను కొనుగోలు చేసి ప్రజల ఆస్తులను నష్టపరిచిందని మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఎస్‌బీఐ, ఎల్ఐసీలలో కేంద్ర ప్రభుత్వ చర్యలకు నిరసనగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్‌బీఐ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాని ఆస్తులను పెంచడం కోసం మోడీ ప్రభుత్వం ఎల్ఐసి , ఎస్ బి ఐలల్లో పేదలు దాచుకున్న డబ్బులను షేర్ల రూపంలో పెట్టుబడి పెట్టిందన్నారు. ప్రపంచ ధనవంతులలో 521 స్థానంలో ఉన్న ఆదాని మోడీ సహకారంతో గత 8 సంవత్సరాలలో ప్రపంచంలో రెండవ స్థానానికి చేరుకున్నారని అన్నారు. దేశంలో మొదటి స్థానంలో నిలిచారని, కానీ ప్రభుత్వానికి టాక్స్ చెల్లించే వారిలలో వందో ర్యాంకులో ఉంటాడని అన్నారు. ఆదానికి ఎస్ బి ఐ బ్యాంకు ద్వారా 72 వేల కోట్లు, ఇతర సంస్థల ద్వారా రెండు లక్షల 40 వేల కోట్లు అప్పుగా తీసుకున్నారని, అదే రైతులకు మాత్రం



అప్పుల ఇవ్వాలంటే ప్రభుత్వాలకు చేతులు రావడంలేదని అన్నారు. తెలంగాణలో 52 లక్షల మంది రైతులు ఉంటే, కేవలం 18 లక్షల మంది రైతులకు మాత్రమే బ్యాంకు రుణాలు అందాయని ,మిగతా వారికి కెసిఆర్ ప్రభుత్వం కూడా రుణాలను అందివ్వకుండా ఇబ్బందులు పాలు చేస్తున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 45 శాతం వ్యవసాయ రంగానికి ఖర్చుపెట్టిందని గుర్తు చేశారు. తన రాష్ట్రంలోనే రైతుల సమస్యలను పరిష్కరించని సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ పేరుతో మహారాష్ట్రలో ప్రచారానికి పోతున్నారని, ఎకరాకి కోటి రూపాయలు సంపాదించ వచ్చని చెప్పిన కేసీఆర్, రైతులకు ఒక లక్ష సంపాదించే విధంగా సలహాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దేశంలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రాలలో తెలంగాణ మూడో స్థానంలో ఉందన్నారు. బిజెపికి సహాయం చేసేందుకే కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని తీసుకువచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో కెసిఆర్ ఎలగబెట్టింది ఏమిటో... కేంద్రంలో వెలగబెట్టడానికి పోతున్నాడా అని ఎద్దేవా చేశారు. పీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఓ సంస్థ ఆదాని కంపెనీ బోగస్ లెక్కలు చూపిస్తున్నాయని రిపోర్ట్ ఇవ్వడంతో ప్రపంచంలోనే కుబేరు లలో రెండవ స్థానము నుండి 17వ స్థానానికి పడిపోయాడని, దీంతో 35 వేల కోట్ల పేదల ఆస్తులు కు నష్టం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదాని కంపెనీలోనే ఎందుకు షేర్లు కొనాల్సి వచ్చిందని , ఆయన ఆస్తులను ఎందుకు పెంచాల్సి వచ్చిందని ప్రశ్నించారు. మోడీ ఆదానికోసం దోపిడీ , కేసీఆర్ అభివృద్ధి కార్యక్రమాల పేరుతో దోపిడీ చేస్తున్నారని , విరివల్ల పేద ప్రజలే నష్టపోతున్నారని అన్నారు. డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో పేద ప్రజలు నష్టపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి, డిసిసి నాయకులు గంప మహేందర్ రావు, దరిపల్లి చంద్రం, బొమ్మల యాదగిరి , దేవులపల్లి యాదగిరి , గాడి పల్లి శ్రీనివాస్ రెడ్డి, సూర్య వర్మ అత్తు, లక్ష్మి, దాస అంజయ్య, నాగేశ్వరరావు, ఆకాంక్ష రెడ్డి, ఖలీముద్దీన్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, రానున్న రోజుల్లో సీఎం కేసీఆర్, మోడీ ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం తొందరలోనే ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు పన్యాల శ్రావణ్ కుమార్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా అక్బరుపేట్, దుబ్బాక మండలాల పరిధిలోని పోతరెడ్డి పేట, నగరం, తిమ్మాపూర్, పద్మనాభునిపల్లి గ్రామాల్లో సోమవారం హాత్ సే హాత్ జోడోయాత్ర నిర్వహించారు. పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా మోసపూరితంగా పరిపాలన సాగిస్తోందని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక విధానాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం విమర్శించకపోగా.. కేంద్రానికి వత్తాసు పలుకుతోందని ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరి కమలాకర్ , సంజీవరెడ్డి ,అందే రాజి రెడ్డి,శ్రీధర్ రెడ్డి, బాబు ,కర్రోల్ కాళిదాసు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

జీపీ పాదయాత్రను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నంగునూరు



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఈ నెల 12న పాలకుర్తి నుంచి ప్రారంభమై ఇందిరాపార్క్ వరకు జరిగే పాదయాత్ర జయప్రదం చేయాలని నంగునూరు మండల గ్రామ పంచాయతీ యూనియన్ సంఘం నాయకులు దేవులపల్లి రాజమౌళి పిలుపునిచ్చారు. పాదయాత్ర విజయవంతం కోసం సోమవారం నంగునూరు గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికులు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు ఎన్నో ఏళ్లుగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని, అన్ని రంగాల్లో కార్మికులకు వేతనాలు పెంచి ఒక్క పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచలేదన్నారు. గత నాలుగు నెలలుగా చెల్లించడం లేదని వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 51ను సవరించాలన్నారు. మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్‌లపై పాదయాత్ర జరుగుతోందని ఇట్టి పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. మండలాల వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీ కార్మికులు పాదయాత్రలో పాల్గొనాలని పిలునిచ్చారు.ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు బాల్ నరసవ్వ,కళవ్వ,పోచవ్వ, నర్సింలు,కనకవ్వ, భాగ్యవ్వ, సౌజన్య కర్ణ దేవవ్వ, సత్తయ్య, పర్శరాములు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

పాములపర్తిలో హమాలీ భవనానికి భూమిపూజ

నవతెలంగాణ-మర్కుక్



హమాలి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తున్నట్లు పాములపర్తి సర్పంచ్ పాములపర్తి తిర్మల్ రెడ్డి అన్నారు.సోమవారం ఆయన స్వంత ఖర్చులతో హమాలీ భవనానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో భవనాన్ని పూర్తి చేసి కార్మికుల అందజేస్తమన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,హమాలీలు, తదితరులున్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ టేక్మాల్



వరిలో కాండం తొలగించే పురు గును నిర్మూలించడం కోసం సస్యం'క్షణ చర్యలు చేపట్టాలని శంకరంపేట ఏడీఏ రాంప్రసాద్ అన్నారు. సోమ వారం అచ్చన్నపల్లి, చంద్రు తండా గ్రామంలో శంకరంపేట(అ) ఏడీఏ రాంప్రసాద్ వరి క్షేత్రాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా రైతు లకు పలు సూచనలు చేశారు. కార్యక మం లో పలువురు రైతులు పాల్గొన్నారు.

పేదల బడ్జెట్

నవతెలంగాణ- గజ్వేల్



అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రవేశపెట్టిన రూ.2,90,396 కోట్ల తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పేదలను ఆదుకునేదిగా ఉందని బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా గజ్వేల్ అధ్యక్షులు శివకుమార్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ వ్యయం రూ.2,11,685 కోట్లు అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి లక్ష్యంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ముఖ్యంగా రాష్ట్రంలో దళిత వర్గాలను అన్ని రంగాలలో పోటీపడే విధంగా దళిత అభ్యున్నతి దేంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి,దళిత బంధు పథకానికి 17,700 కోట్లు కేటాయింపులు హర్షనీయమన్నారు.

అనాథ పిల్లలను కేసీఆర్ ప్రభుత్వం ఆదుకోవాలి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ- గజ్వేల్



అనాథ పిల్లలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్ స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ అనాథల సంక్షేమానికి సమగ్ర చట్టం తేవాలని సూచించారు. అనాథల సంక్షేమంపై 2022లో నియమించిన మంత్రివర్గ ఉప సంఘం సిఫార్సు లోని ఒక్క అంశాన్ని కూడా ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. కేసీఆర్ హామీ ఇచ్చి 7 సంవత్సరాలవుతోందన్నారు. అనాథలకు కేజీ నుంచి పీజీ వరకు వరకు గురుకులాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీపై ఈనెల 15 న గజ్వేల్‌లో అనాథ పిల్లలతో మహా దీక్ష చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ముంద్రతి కృష్ణ మాదిగ,నాయకులు మల్లిగారి యాదగిరి,లింగంపల్లి శ్రీనివాస్,మైసా రాములు,రాజు, కర్ణాకార్, బాబు, తదితులున్నారు.

లచ్చపేట పద్మశాలి సమాజం అధ్యక్షుడిగా బడుగు రాజు

నవ తెలంగాణ-దుబ్బాక

లచ్చపేట పద్మశాలి సమాజం నూతన అధ్యక్షుడిగా బడుగు రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో గల మార్కండేయ దేవాలయంలో ఆదివారం జరిగిన పద్మశాలి సమాజం ప్రత్యేక సమావేశంలో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు పదో వార్డు కౌన్సిలర్,పద్మశాలి సమాజం ముఖ్య సలహాదారులు కూరపాటి బంగారయ్య తెలిపారు.ఉపాధ్యక్షుడు మచ్చ గణేష్,ప్రధాన కార్యదర్శి కూరపాటి మురళి,సహాయ కార్యదర్శి కూరపాటి వెంకటేష్,కోశాధికారి చెలిమెల్ల రాజేశం,ముఖ్య సలహాదారులు కూరపాటి బంగారయ్య,నందాల శ్రీకాంత్,తాళ్ల లక్ష్మీనర్సయ్య,కొండ నారాయణ,తడ్క చిన్న దుబ్బయ్య,కూరపాటి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు కూరపాటి సంతోష్ కుమార్,కారంపూరి మోహన్,కొండ శంకర్,బిల్ల రవికుమార్,నక్క బాలరాజు,బోడ అరుణ్,తడ్క గౌరినాతం,శ్రీగాధ రవి,క్లైరంకొండ జయనందం,మంచె శ్రీనివాస్,మచ్చ రమేష్,బల్ల గోపి,కొండ సతీష్, కార్యనిర్వాహకులు లక్ష్మీనారాయణ,న్యాలపల్లి శివాంజనం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.పద్మశాలి సభ్యులు పాల్గొన్నారు.

దరువు అంజన్నకు ఉత్తమ నంది అవార్డు

నవ తెలంగాణ రాయపోల్



తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఆడిటోరియంలో జరిగిన నంది అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమంలో ప్రజా కవి రచయిత దరువు అంజన్నకు ప్రజా గాయని విమలక్క చేతుల మీదుగా ఉత్తమ నంది అవార్డు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ తమ్ముడు దరువు అంజన్న తెలంగాణ మాలిదశ ఉద్యమంలో 1995 సిద్దిపేట కేంద్రంగా తర్వాత ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్నో పోరాటాలు సాగించాడని, దాదాపు తెలంగాణ రాష్టం మొత్తం పల్లె పల్లె తిరిగి ఉద్యమ బావజాలాన్ని, తెలంగాణ వెనకబాటు తనాన్ని తన పాట ద్వారా వినిపించడని,తన జీవితాన్ని సైతం తెలంగాణ ఉద్యమనికే అంకితం చేశాడని, చెరసాలలు, తుపాకి తూటాలను సైతం లెక్క చేయలేదని అంజన్న లాంటి గొప్ప నిజాయితీ గల్లా నీకార్సైన ఉద్యమ కారునికి ఈ నంది అవార్డు రావడం సంతోషంగా ఉందని కొనియాడారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ దరువు అంజన్న తెలంగాణ అందరికి సూపరిచితుడని అంజన్న త్యాగం వెల్లకట్టలేనిదని ఇలాంటి త్యాగధనులను సన్మానిచడం సంతోషం అన్నారు.ఏపూరి సోమన్న, ప్రజాకవి భైరగి, నేర్నాల కిషోర్,గిద్దె రాంనర్సయ్య,మానుకోట ప్రసాద్, మద్దెల సందీప్,దార దేవేందర్, వెన్నెల, యాకుబ్ అతిథులుగా పాల్గొన్నారు.నిర్వాహకులు దమ్మన్నపేట రాజు, బుల్లెట్ వెంకన్న, సురేందర్ లకు దరువు అంజన్న ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్, మల్లంపల్లి రాజు, శైలజ, యాకన్న, స్వామి, సంజీవ్,అంజలీ, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

కట్కూరు గ్రామంలో 5కేరన్

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కట్కూరు గ్రామంలో విద్యావంతుల ఆధ్వర్యంలో సోమవారం 5కే రన్ నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఇందులో మొదటి బహుమతి అల్లాడి మంగా, రెండవ బహుమతి ఎనగందుల అంజన సౌమ్య, మూడవ బహుమతి మాటూరి అక్షిత, కాదాసు అక్షిత లకు కన్సోలేషన్ నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎర్రోళ్ల కిరణ్, అక్కన్నపేట ఎస్సై తాంద్ర వివేక్, సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగపల్లి వెంకటనరసయ్య, కట్కూరు సహకార బ్యాంకు ఉపాధ్యక్షులు ముకుంద రెడ్డి, విద్యావంతుల వేదిక కట్కూరు బాధ్యులు పంజా రాజమల్లు, శశికళ, తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ, నగరం గ్రామాలలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నగరం గ్రామంలో రూ.1.36 లక్షలతో 8 సీసీ కెమెరాలు, చల్మెడ గ్రామంలో రూ.5.17 లక్షలతో 32 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సోమవారం ఈ సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరాలను అదుపు చేయడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. సీసీ కెమెరాల దాత నరేందర్‌రెడ్డిని ఎస్పీ రోహిణి ప్రియదర్శిని సన్మానించారు. కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి యాదగిరి రెడ్డి , రామాయంపేట సిఐ చంద్రశేఖర్ రెడ్డి, నిజాంపేట ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు , బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ,చల్మెడ సర్పంచి నరసింహారెడ్డి ఎంపీటీసీ బాల్రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్, నగరం సర్పంచ్ గేమ్సింగ్, రవి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాము లపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో 2004-2005 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మే ళనం గౌరారంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాల దశలో చేసిన చిలిపి చేష్టలు, గత స్మృతులను జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒక్కరినొక్కరు అత్మీయంగా పలకరించు కున్నారు.పూర్వ విద్యార్థులు అందరు కలసి కుటుంబ సభ్యులతో పోటోలు దిగారు. ఉపాధ్యాయులు సత్యనారాయణ, సంజీవరెడ్డి, గంగాధర్ రెడ్డి, శ్రీదేవీ, సునిత,సుజాత, పూర్వ విద్యార్థులు ఉప్పరి నర్సింలు, పాములపర్తి కర్ణాకర్ నగేష్, మహేష్, అనిల్, సుధాకర్, స్వామి, సింగం రాజు, హైమద్, నవనీత, కవిత, సుమతీ, భవానీ, సరోజ, మాధవి, శ్రీదేవీ, అనిత తదితరులున్నారు.

జర్నలిస్ట్ శ్రీనివాసును పరామర్శించిన మంజులక్క



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ లో రాజ్ న్యూ స్ రిపోర్టర్‌గా పని చేస్తున్న జాల శ్రీనివాస్ అనారోగ్యానికి గురై కరీంనగర్‌లోని ఆరోగ్య హాస్పిటల్ ఐసీయూలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణ కంటి మంజులారెడ్డి సోమవారం కరీంనగర్ లోని ఆస్పత్రిలో పరామ ర్శించారు. శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ఆరోగ్య పరిస్థితిపై అధైర్యపడవద్దని ఆర్థికంగా సహాయం చేసేందుకు నేనున్నానని శ్రీనివాస్ కు ధైర్యం చెప్పింది. మంజులక్క యువసేన సభ్యులు ఎగురి రవీందర్ రెడ్డి, కవ్వ శ్రవణ్ రెడ్డి, శ్రీకాం త్, శేఖర్ తదితరులున్నారు. జర్నలిస్ట్ శ్రీనివాస్ అనారోగ్యానికి గురి కావడంతో విషయం తెలుసుకున్న హుస్నాబాద్ డివిజన్ డి డబ్ల్యూ జే ఎస్ అధ్యక్షులు బోడుమల్ల సంపత్, జర్నలిస్టులు ఆరే శరత్, సావుల శ్రీనివాస్, గడిపె సతీష్, పూసాల సంపత్ పరామర్శించారు .

ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

నవ తెలంగాణ-రాయపోల్



ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మంతూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సజ్జద్ అలీ(48) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగస్తుంటారు. గత రెండు సంవత్సరాలుగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ తరచూ కుటుంబ సభ్యులు గొడవలు పడుతున్నారు. ఎప్పటిలాగే ఆదివారం రాత్రి భార్యాభర్తలు గొడవపడి నిద్రపోయారు. ఉదయం నిద్ర లేచేసరికి సజ్జద్ ఆలీ ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానికుల సహాయంతో సజ్జత్ ఆలీని కిందికి దించి చూసేసరికి మృతి చెందాడు. పోలీసులకు సమాచారం అందించగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు మహమ్మద్ హైమద్ హుస్సేన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య

నవ తెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్



ఇంటి కొనుగోలు కోసం చేసిన అప్పులు తీర్చలేక పురుగుల మందు తాగి ప్లంబర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన దుబ్బాక మండల పరిధిలోని పెద్ద గుండవెల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. దుబ్బాక ఎస్ఐ బత్తుల మహేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన ఆశుగారి మహేష్ గౌడ్ (27) ప్లంబింగ్ పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇంటి కొనుగోలు కోసం చేసిన అప్పులు, పని లేక పోవడంతో ఎలా తీర్చాలో అన్న మానసిక ఒత్తిడితో మహేష్ మానసికంగా కుంగిపోయాడు. శనివారం నాడు బయటకు వెళ్లొస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన మహేశ్ ఎంతకూ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు గ్రామంలో వెతకగా గ్రామ శివార్లలో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలోని ఓ యింటి మరుగుదొడ్డిలో గుర్తు తెలియని పురుగుల మందు తాగి మృతి చెందాడు. మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతుడి భార్య రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మహేందర్ తెలిపారు.

అదృశ్యమైన వ్యక్తి మృత్యువాత

నవతెలంగాణ-రాయపోల్



గత సంవత్సరం డిసెం బర్ 30వ తేదీన అదృశ్యమైన వ్యక్తి ఆదివారం సాయంత్రం చెరువులో శవమై కనిపించిన సంఘటన రాయపోల్ మం డలం వడ్డేపల్లి గ్రామంలో చో టుచేసుకుంది. పోలీసుల కథ నం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలో ని వడ్డేపల్లి గ్రామానికి చెందిన షేక్ నాజర్ (33) గత సంవత్సరం డిసెంబర్ 30వ తేదీన ఇంట్లో నుండి బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిపోయాడు. మళ్ళీ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం వెతికి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తు కొనసాగుతుండగా నాజర్ ఆచూకీ మాత్రం లభించలేదు. నెల రోజులు గడిచిపోయి నప్పటికీ అతని ఆచూకీ మాత్రం ఎక్కడ దొరకలేదు. చివరికి ఆదివారం సాయంత్రం గ్రామంలోని చెరువులో మృతదేహం కనిపించింది. చెరువు పక్కనే వ్యవసాయ పొలం ఉన్న రైతు పొలం దున్నుతుండగా మృతదేహం కనిపించడంతో గ్రామస్తులకు, పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని వెలికి తీసి నాజర్‌గా గుర్తించారు. అనంతరం మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలు

నవ తెలంగాణ- దౌల్తాబాద్



ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... దౌల్తాబాద్ లోని సిద్దిపేట రోడ్డులోని దొమ్మాట కల్వట్లో ద్విచక్ర ఫ్యాషన్ ప్రో వాహనం అదుపుతప్పి పడిపోవడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఏఎస్ఐ సాయిలు, సిబ్బంది రాజా గౌడ్, సతీష్, స్వామి, పరిసరాం గౌడ్లు వ్యక్తిని 108 ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 108 వాహన సిబ్బంది భాను, జనార్ధన్లు క్షతగాత్రుని గజ్వేల్ తరలించారు. పోలీసులు ద్విచక్ర వాహన నెంబర్ ఆధారంగా జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ పణీంద్రుడు తండ్రి సీతారాంశర్మ ద్విచక్ర వాహనంగా పోలీసు గుర్తించారు.